




Truth of News

RNI NO : APTEL/25/A0239

# సూర్య వాస్తవం

http://www.suryavastavam.in

చీఫ్ ఎడిటర్ : మొఘల్ ఇర్షాద్ బేగ్



IRS PUBLICATIONS

irspublications12@gmail.com



సంపుటి: 01 | చిత్తూరు | సంచిక : 213 | ఆదివారం 25 జనవరి 2026 | పేజీలు : 9 | వెల రూ.6.50

irculated from Hyderabad, Vishakapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Anantapuram, kadapa, kurnool, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bengalore, Mumbai, New Delhi


## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది



- ప్రధాని నరేంద్ర మోదీ
- ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి
- యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ
- వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి

న్యూఢిల్లీ – సూర్య వాస్తవం

భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం

- మిగతా 2లో..

## ఎస్ఐఆర్ ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు

### బెంగాల్‌లో అమలు తీరుపై అమర్త్యసేన్ అసంతృప్తి



కోల్‌కతా – సూర్య వాస్తవం

పశ్చిమ బెంగాల్‌లో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై నోబెల్? బహుమతి గ్రహీత అమర్త్యసేన్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..

## టీ హబ్‌ను స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలి

- ప్రభుత్వ ఆఫీసులను తరలిస్తున్నారన్న వార్తలపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డిఆదేశం
- అమెరికా పర్యటన నుంచే సీఎస్‌కు ఫోన్ చేసి సూచనలు
- టీ హబ్‌లో ఇతర కార్యాలయాలు వద్దని స్పష్టం చేసిన సీఎం

హైదరాబాద్– సూర్య వాస్తవం



టీ హబ్‌ను ఒక ప్రత్యేక స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలని, అందులోకి ప్రభుత్వ కార్యాలయా లను తరలించవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. అద్దె భవనాల్లో ఉన్న కొన్ని ప్రభుత్వ ఆఫీసులను టీ హబ్?కు మారుస్తున్నట్లుగా వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి.. ఈ విషయంపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుకు ఫోన్ చేసి మాట్లాడారు. టీ హబ్‌ను స్టార్టప్‌ల కోసం

- మిగతా 2లో..

## క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?

- నగరిలో సీఎం చంద్రబాబు
- నరకాసురుడి లాంటి వ్యక్తి మళ్లీ వస్తే రాష్ట్రం నాశనమవుతుందన్న చంద్రబాబు
- ల్యాండ్ టైట్లింగ్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేశామని వెల్లడి
- ప్రజల భూములకు రాజముద్రతో భద్రత కల్పించామన్న ముఖ్యమంత్రి
- గత ఐదేళ్ల రాక్షస పాలనలో రాష్ట్రాన్ని అతలాకుతలం చేశారని విమర్శ




నగరి – సూర్య వాస్తవం

గత ఐదేళ్ల రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి లభించిందని, ఈ కాలంలో రాష్ట్రం అన్ని విధాలుగా అతలాకుతలమైందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేసిన గత ప్రభుత్వానికి ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు. నగరిలో జరిగిన 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర' కార్యక్రమం అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగించారు.

- మిగతా 2లో..

## వైద్య చికిత్స కోసం చెవిరెడ్డికి కోర్టు అనుమతి



- విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న చెవిరెడ్డి
- అనారోగ్య సమస్యలతో చికిత్స పొందుతున్న వైసీపీ నేత
- మంతెన ఆశ్రమంలో చికిత్స పొందేందుకు కోర్టు అనుమతి

2లో


సూర్య వాస్తవం దినపత్రికలోని మరిన్ని వార్తల కోసం సంప్రదించండి


## అమరావతి ఒక నమ్మకం...

- సీఎన్ఎన్-న్యూస్18 కథనంపై మంత్రి లోకేశ్ స్పందన
- అమరావతి కేవలం నిర్మాణం కాదని, అదొక నమ్మకమని చెప్పిన లోకేశ్
- అమరావతిపై గ్రౌండ్ రిపోర్ట్ ప్రసారం చేసిన సీఎన్ఎన్‌కు ప్రశంసలు
- అన్ని కోణాలను చూపించారంటూ జర్నలిస్ట్ రోహిణి స్వామికి అభినందనలు
- రైతుల కష్టాలు, గృహ సముదాయాలను కథనంలో చూపించారని వెల్లడి
- ఏపీ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అమరావతి ప్రతిరూపమని వ్యాఖ్య



అమరావతి – సూర్య వాస్తవం

రాష్ట్ర రాజధాని అమరావతి కేవలం ఓ నిర్మాణ గాథ కాదని, అదొక నమ్మకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమరావతిపై ప్రముఖ జాతీయ మీడియా సంస్థ సీఎన్ఎన్-న్యూస్18 ప్రసారం చేసిన ప్రత్యేక కథనాన్ని ఆయన ప్రశంసించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. కృష్ణా నది ఒడ్డున సుస్థిరమైన, ప్రజాకేంద్రీకృత, పచ్చని, ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలనేది తమ దార్శనికత అని లోకేశ్ పేర్కొన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, అలాగే ఈ ప్రాంత రైతుల కలలకు ప్రతిరూపమని ఆయన అభివర్ణించారు. అమరావతికి సంబంధించిన అన్ని కోణాలను తమ గ్రౌండ్ రిపోర్ట్ ద్వారా వాస్తవాలను వెలుగులోకి తెచ్చినందుకు సీఎన?న్-న్యూస్18 బృందానికి, జర్నలిస్ట్ రోహిణి స్వామికి లోకేశ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కథనంలో రాజధాని కోసం రైతులు పడిన కష్టాలను, వారి పోరాటాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారని ఆయన అన్నారు. అదే సమయంలో, ప్రస్తుతం నిర్మాణం పూర్తిచేసుకుని అందుబాటులోకి వస్తున్న గృహ సముదాయాల ప్రత్యేక ఫుటేజీని కూడా ప్రసారం చేశారని ప్రస్తావించారు. ఈ ప్రత్యేక కథనాన్ని ప్రతి

- మిగతా 2లో..

## రాజధానిలో విద్యుత్ లైన్ల పనులు వేగవంతం



- సమీక్షలో సీఎస్ విజయానంద్

అమరావతి– సూర్య వాస్తవం

రాజధాని నగరం అమరావతిలో కోర్ క్యాపిటల్ ప్రాంతం మీదుగా వెళ్తున్న ప్రస్తుతం 400 కెవి, 220 కెవి ఎక్స్‌ట్రా హై టెన్షన్ (ఇహెచ్‌టి) విద్యుత్ ప్రసార లైన్ల పున:మార్గీకరణ పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ ఆదేశించారు. అమరావతి ప్రాంతంలో కొనసాగుతోన్న విద్యుత్ పనుల పురోగతిపై విజయవాడలోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు పనులను సమన్వయంతో, వేగంగా, నిర్ణీత కాలపరిమితిలో

- మిగతా 7లో..

# భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది

(మొదటి పేజీ తరువాయి)
వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్‌గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్‌గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

# టీ హబ్‌ను స్టార్టప్ కేంద్రంగానే కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)
ఒక ఇంక్యుబేటర్‌గా, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా ఏర్పాటు చేశారని గుర్తుచేశారు. దాని స్వరూపాన్ని మార్చేలా ఇతర కార్యాలయాలను ఏర్పాటు చేసే ఆలోచనలుంటే వెంటనే విరమించుకోవాలని ఆదేశించారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాలను, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న ఇతర ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని సీఎం సూచించారు. ఏ పరిస్థితుల్లోనూ టీ హబ్ ప్రాధాన్యతను తగ్గించవద్దని ఆయన స్పష్టం చేశారు.

# రాజధానిలో విద్యుత్ లైన్ల పనులు వేగవంతం

(మొదటి పేజీ తరువాయి)
పూర్తి చేయాలని స్పష్టం చేశారు. దశలవారీ పురోగతితో పాటు సమయానుకూలంగా పూర్తి చేయడానికి తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎక్కడైనా అడ్డంకులు లేదా ప్రాజెక్టు అమలు సంబంధిత సమస్యలు తలెత్తితే సంబంధిత శాఖలు, ఏజెన్సీలతో సమన్వయ సమావేశాలు నిర్వహించి తక్షణమే పరిష్కార చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని పనులు నిర్ణీత గడువుల్లోగా పూర్తి కావాలని, పురోగతిని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని సూచించారు. ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్న అమరావతి అభివృద్ధి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిఆర్‌డిఏ కమిషనరు కన్నబాబు, ట్రాన్స్‌కో జెఎమ్‌డి జి సూర్యసాయి ప్రవీణ్‌చంద్, ఎజిఐసిఎల్ ఎమ్‌డి ఎస్‌విఆర్ శ్రీనివాస్, సిపిడిసిఎల్ సిఎమ్‌డి పి పుల్లారెడ్డి, ట్రాన్స్‌కో డైరెక్టర్లు జెవి రావు, ఎకెవి భాస్కర్ తదితరులు పాల్గన్నారు.

# వైద్య చికిత్స కోసం చెవిరెడ్డికి కోర్టు అనుమతి

**- విజయవాడ జిల్లా జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న చెవిరెడ్డి**
**- అనారోగ్య సమస్యలతో కిత్స పొందుతున్న వైసీపీ నేత**
**- మంతెన ఆశ్రమంలో చికిత్స పొందేందుకు కోర్టు అనుమతి**

**అమరావతి - సూర్య వాస్తవం**

ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం సృష్టించిన ఏపీ లిక్కర్ స్కాం కేసులో అరెస్టై, విజయవాడ జిల్లా జైలులో 220 రోజులుగా రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ సీనియర్ నేత చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి స్వల్ప ఊరట లభించింది. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయనకు... అమరావతి ప్రాంతంలో ఉన్న మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమంలో చికిత్స చేయించుకునేందుకు ఆయనకు ఏసీబీ కోర్టు అనుమతి మంజూరు చేసింది. ఆరోగ్య పరంగా మంతెన ఆశ్రమంలో ఆయుర్వేద చికిత్స అవసరమని పేర్కొంటూ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్?పై విచారణ జరిపిన జడ్జి... 15 రోజుల పాటు ఆశ్రమంలో చికిత్స పొందేందుకు అవకాశం ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఆశ్రమంలో వైద్య సేవలు పొందేందుకు కోర్టు అనుమతించింది. గతంలో వెన్నునొప్పి సమస్యతో మంతెన ఆశ్రమంలో చికిత్స తీసుకోవడంతో ఉపశమనం లభించిందని, ప్రస్తుతం కూడా అదే సమస్య తీవ్రంగా ఉందని కోర్టుకు తెలియజేయడంతో... మంతెన ఆశ్రమంలో చికిత్స పొందేందుకు కోర్టు అనుమతించింది.

# ఉగాది నాటికి 5 లక్షల గృహ నిర్మాణాల పూర్తి

**- మంత్రి పార్థసారథి**

**అమరావతి - సూర్య వాస్తవం**

ఉగాది నాటికి 5 లక్షల గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులకు గృహ నిర్మాణశాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఆదేశించారు. ఇంటి నిర్మాణాలు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. విజయవాడ ఆటోనగర్‌లోని గృహ నిర్మాణశాఖ ప్రధాన కార్యాలయంలో హౌసింగ్ ఎమ్‌డి పి అరుణ్‌బాబుతో కలిసి మంత్రి శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉగాది నాటికి ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేందుకు రోజువారీ లక్ష్యాలను నిర్ధేశించుకోవాలన్నారు. ప్రతిరోజూ ఇళ్ల నిర్మాణాలు జరిగేలా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులను ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటికే పూర్తయిన గృహ నిర్మాణాల్లో లబ్ధిదారులు గృహ ప్రవేశం చేసుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. కాలనీల్లో లబ్ధిదారులు గృహ ప్రవేశాలు చేసుకునేందుకు వీలుగా మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలను వెంటనే తయారు చేయాలని, ఇతర ప్రభుత్వ శాఖలు, పంచాయతీరాజ్?, మున్సిపల్?, పబ్లిక్? హెల్త్? విభాగాలతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో చీఫ్? ఇంజినీరు జయరామాచారి, ఉన్నతాధికారులు అన్నపూర్ణ, వెంకట రమణ, కృష్ణయ్య పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు

(మొదటి పేజీ తరువాయి)
అనవసరమైన తొందరపాటుతో ఈ ప్రక్రియను నిర్వహిస్తున్నారని విమర్శించారు. కొద్ది మాసాల్లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇది ప్రజాస్వామ్యానికి ముప్పు కలిగించవచ్చని అన్నారు. బోస్టన్ నుండి పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన పలు అంశాలపై మాట్లాడారు. ఓటర్ల జాబితా సవరణల ప్రజాస్వామ్య విలువ గురించి, అలాగే ఓటింగ్? హక్కులను బలోపేతం చేయగలిగే పరిస్థితుల గురించి ఆయన మాట్లాడారు. ఇటువంటి ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, తగిన కాల వ్యవధిలో నిర్వహించాల్సి వుందని ఆయన స్పష్టం చేశారు. కానీ బెంగాల్ వ్యవహారంలో ఆ పరిస్థితులేవీ అలా లేవని అన్నారు. 'తగిన సమయం తీసుకుని, అత్యంత జాగ్రత్తగా ఓటర్ల జాబితాలను సమగ్రంగా సమీక్షించడమనేది మంచి ప్రజాస్వామ్య పద్ధతి కాగలదు. కానీ ఈ సమయంలో బెంగాల్?లో జరుగుతున్నది ఇలా లేదు." అని సేన్? వ్యాఖ్యానించారు. 'ఎస్?ఐఆర్?ను చాలా హడావిడిగా నిర్వహిస్తున్నారు. ఓటు హక్కు కలిగిన ప్రజలకు రాబోయే ఎన్నికల్లో తాము ఓటు వేయడానికి గల అర్హతను నిరూపించుకునేలా అవసరమైన పత్రాలను సమర్పించడానికి తగిన అవకాశం, సమయం ఇవ్వడం లేదు. ఇది ఓటర్లకు అన్యాయం చేయడమే కాగలదు, భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు కూడా ఇది తగదు.' అని అన్నారు.

ఈ సందర్భంగా తన స్వీయానుభవాన్ని ఆయన వివరించారు. ఎన్నికల అధికారుల్లో కూడా చాలా ఒత్తిడి వున్నట్లు కనిపించిందన్నారు. 'కొన్ని సందర్భాల్లో ఇసి అధికారులకే తగిన సమయం ఇచ్చినట్లు' గా కనిపించలేదన్నారు. తన స్వంత నియోజకవర్గమైన శాంతి నికేతన్?లో తాను గతంలో ఓటు వేశానని, అక్కడ అధికారిక రికార్డుల్లో తన పేరు, అడ్రస్, ఇతర వివరాలన్నీ వున్నాయని, అయినా అక్కడ తన ఓటు హక్కు గురించి వారు ప్రశ్నించారు. మృతి చెందిన తన తల్లికి తాను పుట్టే సమయంలో వున్న వయస్సు గురించి వారు ప్రశ్నించారు. ఆమె కూడా అక్కడ ఓటరే, నాలాగే ఆమె వివరాలన్నీ కూడా అక్కడ అధికారిక రికార్డుల్లో వున్నాయి. అయినా సరే అధికారులు ఆమె గురించి ప్రశ్నించారని సేన్? చెప్పారు. పత్రాల సమర్పణలో తానెదుర్కొన్న సవాళ్ళను ఆయన వివరించారు. తాను శాంతినికేతన్? గ్రామంలో జన్మించానని, గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన వారికి ఈ ఇబ్బందులు సహజమేన న్నారు. 'చాలామంది గ్రామీణ భారతీయుల్లాగే, నాకు జనన ధృవీకరణ పత్రం లేదు. ఓటు వేయడానికి నేను అర్హుడినే అని నిరూపించుకోవాలంటే నా తరపు నుండి అనేక పత్రాలను సమరించాల్సి వచ్చింది.' అని చెప్పారు. అయితే తన సమస్య పరిష్కారమయిందన్నారు. కానీ ఎటువంటి సాయం లేని సామాన్యుల పరిస్థితి ఏమిటంటూ ఆందోళన వ్యక్తం చేశారు.

### రాజకీయ ప్రయోజనం వుందా?

ఎస్ఐఆర్ వల్ల బెంగాల్‌లో ఏ రాజకీయ పార్టీకైనా రాజకీయంగా ప్రయోజనం వుందా అని ప్రశ్నించగా, ఇక్కడ ప్రజాస్వామ్య సమగ్రత అన్న అంశానికే ప్రాధాన్యతనివ్వాల్సి వుందని ఆయన స్పష్టం చేశారు. నేనేమీ ఎన్నికల నిపుణుడిని కాదు, అందువల్ల ఈ ప్రశ్నకు నేను కచ్చితంగా సమాధానం చెప్పలేను. అయితే దీంతో బిజెపి లబ్ది పొందుతుందని దీని గురించి బాగా తెలిసిన వారు నాకు చెప్పారని అన్నారు. కానీ ఎటువంటి పొరపాట్లకు ఇసి అవకాశంమివ్వరాదని. ఎవరికి ప్రయోజనం అన్న అంశంతో సంబంధం లేకుండా మన ప్రజాస్వామ్యం అనవసరమైన తప్పులు చేసేలా ఒత్తిడి తీసుకురాకూడదన్నారు.

ఎస్ఐఆర్ సందర్భంగా బహిష్కరణలకు గురయ్యే వర్గాల గురించి మాట్లాడుతూ, పేద ప్రజలు వ్యవస్థాగత లోపాలను ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కొనేది సమాజంలో వెనకబడినవారు, నిరుపేదలేనని చెప్పారు. అటువంటి వారికి ఓటు హక్కు కోసం అవసరమైన పత్రాలు తెచ్చుకోవడమనేది చాలా కష్టమని అన్నారు. కొత్త ఓటర్ల జాబితాలో చేరేందుకు గానూ అవసరమైన పత్రాలు సంపాదించడం, సమర్పించడం వంటి తప్పనిసరి అవసరంలో ఎదురయ్యే వర్గ పక్షపాతం నిరుపేదలపై ప్రతికూలంగా పని చేస్తుందని సేన్? వ్యాఖ్యానించారు.

# క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉంది?

(మొదటి పేజీ తరువాయి)
టీడీపీ, జనసేన, బీజేపీ కూటమికి 94 శాతం స్ట్రైక్ రేట్‌తో ప్రజలు అఖండ విజయాన్ని కట్టబెట్టారని గుర్తు చేశారు. "గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. శ్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడూ ప్రెస్ మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. క్రెడిట్ చోరీ అనేవారికి ఏం క్రెడిట్ ఉందని మాట్లాడుతున్నారు?

రాజధానిపైనా విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేలు ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థత పాలనకు నిదర్శనం" అని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలకు భూమి అంటే సెంటిమెంట్ అని, అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారని ముఖ్యమంత్రి ఆరోపించారు. "ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనే దుర్మార్గపు చట్టంతో, 22ఏ అక్రమాలతో ప్రజల జీవితాలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారు" అని ఆయన గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల భూ సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టిందని తెలిపారు. "మేం అధికారంలోకి రాగానే ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్?ను రద్దు చేశాం. ప్రజల ఆస్తులకు పూర్తి భద్రత కల్పించాం.

రాజముద్రతో కొత్త పట్టాదారు పాసుపుస్తకాలు అందించి, మీ భూమికి మేం గ్యారెంటీ అని భరోసా ఇచ్చాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర ఇరిగేషన్ వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేసి రాయలసీమను రాళ్ల సీమగా మార్చారని ఆయన విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాకే రాష్ట్రంలో తిరిగి అభివృద్ధి, సంక్షేమ పాలన మొదలైందని, ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని ఆయన వివరించారు.

# భూ కబ్జాల కోసమే జగన్ రీ సర్వే

**- మంత్రి కొండపల్లి శ్రీనివాస్?**

**అమరావతి - సూర్య వాస్తవం**




మాజీ ముఖ్యమంత్రి వైఎస్? జగన్?మోహన్?రెడ్డి తన పాలనలో చేపట్టిన భూముల రీ సర్వే రైతులు మేలు కోసం కాదని, కేవలం భూ కబ్జాలకు దారి వేసేందుకు వేసిన పక్కా వ్యూహమని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లా డారు. బ్రిటీష్ కాలం నాటి పారదర్శక రికార్డులు, లింకు డాక్యుమెంట్లు స్పష్టంగా ఉన్నప్పటికీ అధికారులకు శిక్షణ ఇవ్వకుండా, తగిన సమయం కేటాయించకుండా బలవంతంగా రీ సర్వేను రుద్దడం వల్ల వ్యవస్థ మొత్తం గందరగోళంలో పడిందని విమర్శించారు. లక్షలాది జాయింట్ ఎల్‌పిఎంలు సృష్టించి రైతుల ఆస్తులను చిక్కుల్లో నెట్టేశారని ఆరోపించారు. వెబ్‌ల్యాండ్-1లో ఉన్న పూర్తి భూ చరిత్రను పట్టించుకోకుండా, హడావుడిగా వెబ్‌ల్యాండ్-2కు మారడం వెనుక భారీ కుట్ర దాగి ఉందన్నారు. సుమారు 13.59 లక్షల ఎకరాలను గత ప్రభుత్వం ఫ్రీహోల్డ్ చేసిందన్నారు. అందులో 5.74 లక్షల ఎకరాల అర్హత లేని భూములను చేర్చడం వారి దురుద్దేశాన్ని స్పష్టం చేస్తోందని పేర్కొన్నారు. సుమారు 8 వేల ఎకరాల డివియేషన్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్? చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా వచ్చిన 2,34,664 ఫిర్యాదులను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారని తెలిపారు. రాబోయే రెండేళ్లలో రెవెన్యూ సమస్యలన్నింటినీ పరిష్కరించడమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. జిల్లా నుంచి గ్రామ స్థాయి వరకు బలమైన మానిటరింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశామని వివరించారు. గత ప్రభుత్వ తప్పులను సరిదిద్దుతున్న తమ ప్రభుత్వంపై జగన్ విషప్రచారం ఆపాలన్నారు.

### శరవేగంగా అమరావతి అభివృద్ధి : పోతుల బాలకోటయ్య

కూటమి ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి శరవేగంగా జరుగుతోందని సామాజిక సంక్షేమ బోర్డు ఛైర్మన్? పోతుల బాలకోటయ్య తెలిపారు. అమరావతిలో పనులు దేదీప్యమానంగా జరుగుతున్నాయని చెప్పారు. 13 వేల మంది కార్మికులు రాత్రీపగలు కష్టపడుతున్నారని తెలిపారు. రాజధానిపై కనీస అవగాహన లేకుండా వైఎస్? జగన్? మాట్లాడుతున్నారని విమర్శించారు. గజానికి రూ.5 వేల నుంచి రూ.6 వేల మధ్య ఖర్చు చేస్తే జగన్? రూ.13 వేలు అంటూ అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు.



# 'వాంటెడ్' జాబితాలో ఉన్న వారిలో 70 మంది విదేశాల్లో ఉన్నారు

**- పరారీలో ఉన్న వారి గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుందన్న కేంద్రం**
**- ఇతర దేశాలు వెతుకుతున్న 203 మంది నిందితులు భారత్‌లో ఉన్నట్లు వెల్లడి**
**- వాంటెడ్ జాబితాలో ఉన్న వారిలో 27 మంది గత ఏడాది తిరిగి వచ్చినట్లు వెల్లడి**

**న్యూఢిల్లీ - సూర్య వాస్తవం**

గత రెండేళ్లలో 'వాంటెడ్' జాబితాలో ఉన్న వారిలో 70 మంది విదేశాల్లో ఉన్నట్లు గుర్తించామని కేంద్ర ప్రభుత్వం ఒక నివేదికలో తెలిపింది. వివిధ కేసుల్లో నిందితులుగా ఉండి, పరారీలో ఉన్న వారిని గుర్తించే ప్రక్రియ ముమ్మరంగా కొనసాగుతుందని వెల్లడించింది. అదే సమయంలో ఇతర దేశాలు వెతుకుతున్న 203 మంది నిందితులు భారత్?లో ఉన్నారని ఈ నివేదిక పేర్కొంది. పరారీలో ఉన్న వారిని విదేశాల్లో ఇంత పెద్ద మొత్తంలో గుర్తించడం గత దశాబ్ద కాలంలో ఇదే మొదటిసారి అని తెలిపింది. వాంటెడ్ జాబితాలో ఉన్న వారిలో 27 మంది గత సంవత్సరం విదేశాల నుంచి తిరిగి వచ్చారని భారత ప్రభుత్వం వెల్లడించింది. సీబీఐ కేసులకు సంబంధించి ఏడాది వ్యవధిలో 74 రొగేటరీ లెటర్స్ పంపించినట్లు తెలిపింది. దర్యాప్తునకు సహకరించాలని విదేశీ న్యాయస్థానాలకు రాసే లేఖను రొగేటరీ లెటర్స్ అంటారు. ఈ లేఖల్లో 54 సీబీఐ, మరో 20 రాష్ట్ర దర్యాప్తు బృందాలు రాసినట్లు పేర్కొంది.

# సంపాదకీయం

## ఇండియా ఆపరేషన్ సముద్ర



చంద్రుడి గుట్టు మట్లు తెలుసుకుంది. సూర్యుడి మీద కూడా ప్రయోగాలు చేస్తోంది. అంతరిక్షంలో భారతీయ జెండాలు రెపరెపలాడించింది. నింగి, నేల, అంతరిక్షం.. ఇలా మూడు విభాగాలలో భారత్ తన సత్తాను చూపించింది. ఇకపై నీటిలో కూడా తన సామర్థ్యాన్ని నిరూపించుకోబోతోంది. అంతరిక్ష ప్రయోగాలతో ప్రపంచాన్ని మొత్తం తన వైపు తిప్పుకున్న భారత్.. ఇప్పుడు సముద్రంలో కూడా ప్రయోగాలను మొదలు పెట్టబోతోంది. ఎందుకంటే సముద్రంలో విపరీతమైన ఖనిజాలు.. విలువైన నిక్షేపాలు ఉన్నాయి. ఆ విలువైన నిక్షేపాలను గనుక బయటికి తీస్తే భారత ఆర్థిక ముఖ చిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో అతి త్వరలోనే సముద్రయాన్ ప్రాజెక్టుతో సముద్రపు లోపల ఉన్న రహస్యాలను తెలుసుకునేందుకు కీలక ప్రయోగం చేపట్టనుంది.. రెండేళ్ల క్రితమే సముద్రయాన్ ప్రాజెక్టును ఇస్రో అనౌన్స్ చేసింది.. అందుకోసం ప్రత్యేక సబ్ మెరైన్ ను రూపొందించింది. సముద్రయాన్ మిషన్ అనే ప్రయోగం ద్వారా మహా సముద్రాల అన్వేషణలో భాగంగా సముద్రాల లోపల ఉన్న ఖనిజ సంపదను అన్వేషించడానికి భారత ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో ఇస్రో శాస్త్రవేత్తలు మరో అడుగు ముందుకు వేసి మహా సముద్రాలలో ఉన్న ఖనిజ సంపదను కనుగొనేందుకు మత్స్య 6000 అనే సబ్ మెర్సిబుల్ మిషన్ ద్వారా చెన్నై తీరంలోని 5 వేల మీటర్ల లోతులో ప్రయోగాత్మక ప్రయోగాలు చేపట్టారు. ఆ తర్వాత మరింత లోతులో పరిశోధనలు చేపట్టనుంది. మన దేశ పరిశోధకులు సముద్రయాన్ ప్రయోగాన్ని మొదలుపెట్టారు. ఈ ప్రయోగంలో భాగంగా చెన్నై ఆధ్వర్యంలో నాలుగో తరం సబ్ మెరైన్ మత్స్య 600 ను మే నెలలో సముద్ర జలాల్లోకి ప్రవేశపెడతారు.డీప్ ఓషియన్ మిషన్ లో భాగంగా ఈ సబ్ మెరైన్ ను రూపొందించారు. 500 మీటర్ల లోతు వరకు ముగ్గురు ఆక్వా నాట్స్ ఇందులో ప్రయాణిస్తారు. ఒకవేళ కనుక ఈ ప్రయోగం విజయవంతం అయితే అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, జపాన్ సరసన భారత్ నిలుస్తుంది. సముద్ర జలాల్లో విలువైన నిక్షేపాలతో పాటు, అరుదైన ఖనిజాలు కూడా ఉన్నాయి. కాకపోతే వీటిని అన్వేషించడం అంత సులువు కాదు. సముద్ర అంతర్భాగంలో అత్యంత కఠినమైన వాతావరణం ఉంటుంది. సముద్రాలలో నిత్యం జలాలు ఆటుపోట్లకు గురవుతుంటాయి. అంతర్భాగంలో కూడా విపరీతమైన ఒత్తిడి ఉంటుంది. అలాంటప్పుడు అందులో ప్రయోగాలు చేయడం కత్తి మీద సాము లాంటిది. సబ్ మెరైన్ లు కూడా కొన్ని సందర్భాలలో ప్రమాదాలకు గురవుతుంటాయి. ఇన్ని ప్రతికూలతలు ఉన్నాయి కాబట్టి.. సముద్రంలో ప్రయోగాలు చేయడం అంత ఈజీ కాదు. సముద్ర గర్భంలో నిక్షేపాలను బయటకు తీస్తే.. వాటి ద్వారా ఎంతో విలువైన విదేశీ మారక ద్రవ్యాన్ని సొంతం చేసుకోవచ్చు. ప్రయోగం విజయవంతం అయితే 2026 లేదా 2027 చివరిలో మానవ సహిత సముద్రయాన్ ప్రాజెక్ట్ ను ఇస్రో జరుపనుంది. 28 టన్నులు బరువు కలిగిన మత్స్య 6000 అనే సబ్ మెరైన్ మిషన్ ద్వారా ఈ ప్రాజెక్ట్ ను జాతీయ మహా సముద్ర సాంకేతిక సంస్థ ద్వారా ప్రాజెక్ట్ డైరెక్టర్ బాలాజీ రామకృష్ణన్ పర్యవేక్షణలో సముద్రయాన్ మిషన్ ను పూర్తి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో మానవ సహిత గా ముగ్గురు శాస్త్రవేత్తలను ఎంపిక చేసి ఇందులో ప్రయాణించనున్నారు.అంతరిక్షంలో పరిశోధనలు చేపట్టే శాస్త్రవేత్తలను ఆస్ట్రోనాట్స్ గా పిలుస్తారు. సముద్రం లోపల పరిశోధనలు చేసే వాళ్లను ఆక్వానాట్స్ గా పిలుస్తారు. ఫ్రాన్స్ సహకారంతో భారత్ సముద్రయాన్ ప్రయోగాన్ని చేపడుతుంది. ఇందులో ముగ్గురు శాస్త్రవేత్తలు సబ్ మెరైన్ లో వెళ్లి పరిశోధన చేస్తారు. అందులో ఇద్దరు భారత కు చెందిన శాస్త్రవేత్తలు ఇప్పటికే పరిశోధనలు మొదలుపెట్టారు. వారిలో జితేంద్ర పాల్ సింగ్, రాజు రమేష్ లు ఇప్పటివరకు 5000 మీటర్ల లోతు వరకు డైవ్ చేసిన భారత్ రికార్డుగా ఈ ప్రయోగం ద్వారా సాధించారు. ఈ సబ్మెర్సిబుల్ 12 గంటల పాటు పనిచేస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో 96 గంటల వరకు కూడా సముద్రంలో ఉండే సామర్థ్యం కలిగి ఉంది. ప్రయోగం ద్వారా సముద్రంలో ఉన్న ఖనిజాలు, ఖనిజ సంపద, మినరల్స్, కోరల్స్ వంటి ఖనిజాలతో పాటుగా సముద్రంలో ఉన్న ఇసుకలో కూడా ఏతరహా ఖనిజాలు ఉన్నాయి.. వాటి ఉపయోగాలు తెలుసుకునే ప్రయత్నం చేస్తారు.ఈ తరహా ప్రయోగాలను ఇప్పటివరకు అమెరికా, రష్యా, ఫ్రాన్స్, జపాన్, చైనా లాంటి దేశాలు మాత్రమే చేశాయి.. ఇప్పుడు ఇస్రో కూడా ఈ దేశాల సరసన చేరనుంది. ఇస్రో శాస్త్రవేత్తలు ఈ ప్రయోగానికి సంబంధించిన పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో ఇస్రో ఒకవైపు గగన్ యాన్ ద్వారా అంతరిక్షంలోకి వ్యోమగాములను పంపేందుకు సిద్ధమవుతూనే సముద్రం లోపల శాస్త్రవేత్తల ద్వారా అత్యంత క్లిష్టమైన కీలకమైన ప్రయోగ ప్రక్రియను పూర్తిచేసే దశలో ఉండటం గర్వకారణమని పలువురు పేర్కొంటున్నారు.ఫలితంగా భారత ఆర్థిక ముఖచిత్రం పూర్తిగా మారిపోతుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంలా కాకుండా.. అభివృద్ధి చెందిన దేశంగా రూపాంతరం చెందుతుంది. ఉపాధి కోసం మన దేశ యువత విదేశాలకు వెళ్లకుండా.. ఇక్కడే పనిచేసే పరిస్థితి ఏర్పడుతుంది.



# దావోస్‌కు దూరంగా జనసేనాని

**కాకినాడ – సూర్య వాస్తవం**

దావోస్‌కు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు తీసుకోకపోవడాన్ని జనసేన క్యాడర్ తప్పుపడుతుంది. పొరుగు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన దావోస్ పర్యటనలో రాజకీయాల్లో లేని మెగాస్టార్ చిరంజీవిని వెంట తీసుకెళ్లి ఆ రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ ను పెంచాలని ప్రయత్నిస్తుంటే, ఇక్కడ మాత్రం ఉప ముఖ్యమంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ ను దావోస్ కు వెంట తీసుకోకపోవడాన్ని ఖచ్చితంగా ఆయనను నిర్లక్ష్యం చేయడమేనని అంటున్నారు.



పవన్ కల్యాణ్ కు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అభిమానులున్నారు. ఆయనను వెంట తీసుకెళితే ఏపీ బ్రాండ్ ఇమేజ్ పెరుగు తుందే తప్ప నష్టం ఏముంటుందని నెట్టింట కొందరు నేరుగా టీడీపీ నాయకత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.ఉప ముఖ్య మంత్రిగా ఉన్న పవన్ కల్యాణ్ ను దావోస్ పర్యటనకు దూరం పెట్టడం రాష్ట్ర ప్రయోజనాలను దెబ్బతీయడ మేనన్న అభిప్రాయం జనసేన క్యాడర్‌లో వ్యక్తమవు తుంది. పవన్ కల్యాణ్ వల్ల కాస్తో కూస్తో లాభం చేకూరుతుందే తప్ప నష్టమయితే జరగదు. లోకేశ్, టీజీ భరత్ వంటి వారిని వెంట తీసుకెళ్లడంలో తప్పులేదు. కానీ అదే సమయంలో పవన్ కల్యాణ్‌ను తీసుకెళ్లక పోవడం మాత్రం ఖచ్చితంగా నాయకత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయమేనన్న అభిప్రాయం జనసేనలో వ్యక్తమ వుతుంది. తెలంగాణలో మెగాస్టార్ చిరంజీవిని తన వెంట తీసుకెళ్లి ఆయనకు దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగస్వామ్యం కల్పించడంతో కొంత తెలంగాణ ఇమేజ్ పెరిగిందన్న కామెంట్స్ వినపడు తున్నాయి. కానీ తెలుగుదేశ పార్టీ నేతల వాదన మరొకలా ఉంది. పవన్ కల్యాణ్ వస్తానంటే ఎందుకు తీసుకెళ్లరని, ఆయన అనాసక్తి చూపడం వల్లనే చంద్రబాబు నాయుడు ఒత్తిడి చేయలేదని అన్నారు. పవన్ కల్యాణ్ కేవలం దావోస్ పర్యటన మాత్రమే కాదు .. గత ఏడాది నవంబరు నెలలో విశాఖలో జరిగిన పెట్టుబడుల సదస్సుకు కూడా పవన్ కల్యాణ్ దూరంగా ఉన్న విషయాన్ని వారు గుర్తు చేస్తున్నారు.

వారిద్దరి మధ్య సఖ్యత బాగానే ఉందని, కానీ పార్టీ నేతలు, కార్యకర్తలు లేనిపోని అపోహలకు తావివ్వవద్దని, ఏదైనా అనుమానలుంటే నేరుగా పవన్ కల్యాణ్ తో మాట్లాడి సందేహాలను నివృత్తి చేసుకోవచ్చని తెలుగుదేశం పార్టీ నేతలు ఆఫ్ ది రికార్డులుగా చెబుతున్నారు. మొత్తం మీద దావోస్ పర్యటనకు పవన్ దూరంగా ఉండటంపై మాత్రం ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.

మరో వైపు గత ఏడాది దావోస్ లోజరిగిన పెట్టుబడుల సదస్సుకు సీఎం చంద్రబాబుతో పాటు నారా లోకేష్ వెళ్లారు. ఆ సమయంలో కూడా పవన్ కల్యాణ్ వెళ్లకపోవడం పై విమర్శలు వచ్చాయి. ముఖ్యంగా జనసేన కేడర్ నుంచి అసంతృప్తి బయటపడింది. ఇప్పుడు కూడా సోషల్ మీడియా వేదికగా అటువంటి అసంతృప్తి కనిపిస్తోంది. తెలంగాణలో మెగాస్టార్ చిరంజీవిని తమ వెంట తీసుకెళ్లి దావోస్ ప్రపంచ ఆర్థిక సదస్సులో భాగస్వామ్యం కల్పించింది తెలంగాణ ప్రభుత్వం. తెలంగాణ ఇమేజ్ పెరిగింది అన్న కామెంట్స్ వినిపిస్తున్నాయి. కానీ ఏపీలో డిప్యూటీ సీఎంగా ఉన్న పవన్ కల్యాణ్ ను ప్రపంచ ఆర్థిక సదస్సుకు తీసుకెళ్లక పోవడం పై విమర్శలు వస్తున్నాయి. అయితే పవన్ విషయంలో చంద్రబాబు ఎప్పుడు జాగ్రత్తగానే ఉంటారు. డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ ను సంప్రదించి అన్నీ చేస్తుంటారని తెలుస్తోంది. ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు సంబంధించిన ఏ శాఖ కూడా పవన్ కల్యాణ్ పరిధిలో లేదు. ఆయన అంత గ్రామీణ నేపథ్యం, అటవీ శాఖ వంటి వాటిని చూస్తున్నారు. ఆది నుంచి విదేశీ పర్యటనల విష యంలో పవన్ జోక్యం చేసుకోవడం లేదు. రాష్ట్రానికి పెట్టు బడులు తీసుకురావడంలో కూడా పవన్ పాత్ర అంతంత మాత్రమే. గత ఏడాది తెలంగాణ సీఎం వెంట ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెళ్లారు. అప్పట్లో కూడా ఏపీ డిప్యూటీ సీఎం గా ఉన్న పవన్ కల్యాణ్ ను ఎందుకు తీసుకువెళ్లలేదు అనేది ప్రశ్న వచ్చింది. కానీ అప్పట్లోనే పవన్ కల్యాణ్ పరోక్ష సంకేతాలు ఇచ్చారు. ఎటువంటి అసంతృప్తి వ్యక్తం చేయలేదు. ఇప్పుడు కూడా పవన్ కల్యాణ్‌ను సంప్రదించి ఉంటారని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# సంక్లిష్ట పరిస్థితిలో వైసీపీ

**విజయవాడ– సూర్య వాస్తవం**



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మరో సంక్లిష్ట పరిస్థితి ఎదుర్కోక తప్పదు. మరో వారం రోజుల్లో పార్లమెంట్ శీతాకాల సమావేశాలు జరగనున్నాయి. అనేక బిల్లులు ప్రవేశ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధపడుతోంది. అయితే బిల్లుల విషయంలో బిజెపి పట్ల ఎప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుకూలంగానే ఉంటుంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించే అమరావతి అంశంపై పార్లమెంట్లో చర్చ జరగనుంది. దీనిపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎలా ముందుకెళ్తుంది అనేది ఇప్పుడు హాట్ టాపిక్ అవుతోంది. లోక్సభ తో పాటు రాజ్యసభలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి 11 మంది సభ్యుల బలం ఉంది. ఆ పార్టీ స్టాండ్ చెప్పాల్సి ఉంటుంది.అమరావతి రాజధాని నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే నిధుల సమీకరణ జరిగింది. కేంద్ర ప్రభుత్వం సైతం 15 వేల కోట్ల రూపాయల సాయం ప్రకటించింది. ప్రపంచ బ్యాంకుతోపాటు ఏషియన్ డెవలప్మెంట్ బ్యాంకు నుంచి నిధులు సర్దుబాటు చేసింది. అయితే గత అనుభవాల దృష్ట్యా అమరావతికి చట్టబద్ధత కల్పించాలని రైతులు కోరుతూ వచ్చారు. ఏపీ ప్రభుత్వం సైతం ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి చేస్తోంది. అయితే రాజధానిల విషయంలో నోటిఫై చేయాల్సిన అవసరం లేదని కేంద్రం చెబుతున్నా.. ఏపీలో ఉన్న ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా.. పరిగణలోకి తీసుకోవాలని కూటమి ప్రభుత్వం కోరింది. అందుకే ఇప్పుడు అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును పార్లమెంటులో పెడతారని తెలుస్తోంది. అయితే దీనిపై వైసీపీ స్టాండ్ ఏంటనేది తేటతెల్లం కానుంది.అమరావతి పై ఆది నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీతో పాటు జగన్మోహన్ రెడ్డి వ్యతిరేక భావనతోనే ఉన్నారు. ముఖ్యమంత్రి ఎక్కడ ఉంటే అదే రాజధాని అని వ్యాఖ్యానించేవారు. అసలు రాజ్యాంగంలో రాజధాని అనే పదమే లేదని తేల్చేశారు. ఐదేళ్ల పాటు అమరావతిని పూర్తిగా నిర్వీర్యం చేశారు. మూడు రాజధానులు అంటూ హడావిడి చేశారు. ఇప్పుడు కూటమి అధికారం లోకి వచ్చిన తరువాత అమరావతి పునర్నిర్మాణం ప్రారంభమైంది. ఇప్పుడు కూడా అదే వ్యతిరేక ప్రచారం చేస్తున్నారు. నది చెంతనే కట్టారని.. ముంపు ప్రాంతంలో అమరావతి అంటూ సోషల్ మీడియాలో ప్రచారం చేసేవారు. అయితే ఇప్పుడు పార్లమెంటులోనే నేరుగా వైసీపీ అభిప్రాయం చెప్పాల్సి ఉంటుంది అమరావతిపై. ఇప్పటికే వైసీపీకి వ్యతిరేకంగా అస్త్ర శస్త్రాలను సిద్ధం చేస్తోంది టిడిపి కూటమి. తప్పకుండా ఈ విషయంలో ఏదో ఒకటి స్పష్టత ఇవ్వాల్సిన అవసరం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఉంది. మరి ఎలా స్పందిస్తుందో చూడాలి.

# వచ్చే ఎన్నికల్లో బీజేపీ, జనసేన డిమాండ్ ఇదేనా?

**విజయవాడ– సూర్య వాస్తవం**




ఆంధ్రప్రదేశ్ లో ఎన్నికలకు ఇంకా చాలా సమయం ఉంది. అయితే ఇప్పటి నుంచే ఆసక్తికరమైన రాజకీయచర్చలు మొదలవుతున్నాయి. కూటమి వచ్చే ఎన్నికల్లో కొనసాగుతుందా? అటే 90 శాతం కొనసాగుతుందని అందరూ చెబుతున్న మాట. అందులో ఎలాంటి సందేహం లేదు. కానీ ఈసారి మాత్రం బీజేపీ, జనసేనఒక్కటిగా మారి టీడీపీకి సీట్ల పొత్తుల విషయంలో కొంత ఒత్తిడి తెచ్చే అవకాశముందని అంటున్నారు. పవన్ కల్యాణ్, బీజేపీ ప్రస్తుతం ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాల పై సైలెంట్ వ్యవహరిస్తుండటాన్ని ఇందుకు ఉదహరిస్తున్నారు. ఈసారి నియోజకవర్గాల సంఖ్య పెరగడం ఖాయంగా కనిపిస్తుంది. అదే సమయంలో తమ వాటా సంఖ్య కూడా పెంచాలని బీజేపీ, జనసేన కోరే అవకాశాలు మెండుగా ఉన్నాయి.జగన్ చేసే విమర్శలకు బీజేపీ నేతల నుంచి పెద్దగా స్పందన రావడం లేదు.అలాగే జనసేన నేతలు కూడా పెద్దగా పట్టించు కోవడం లేదు. జగన్ ప్రభుత్వంపై చేసే విమర్శలకు టీడీపీ నేతలే సమాధానమివ్వాల్సి వస్తుంది. మిత్ర పక్షాలు జగన్ చేసే విమర్శలకు ప్రతి విమర్శలు చేయడం లేదు. కూటమి ప్రభుత్వంలో భాగ స్వామ్యులుగా ఉన్న ఆ రెండు పార్టీలు తమ శాఖకు సంబంధించిన వాటిపై వచ్చిన విమర్శలకు మాత్రమే సమాధానమిస్తున్నారు తప్పించి అంతకు మించి టచ్ మి నాట్ గా వ్యవహరించడం కూడా ఈ చర్చకు దారి తీస్తుంది. 2024 ఎన్నికల్లో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు చెప్పినట్లుగానే, ఆయన అంకెలకు రెండు పార్టీల నేతలు ఓకే చెప్పారు.

అందుకే 2024 ఎన్నికల్లో మూడు పార్టీల మధ్య సీట్ల పంపకంలో పెద్దగా విభేదాలు తలెత్తలేదు. కానీ 2029 ఎన్నికలకు మాత్రం పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశాలు న్నాయి. సహజంగా బీజేపీ, జనసేనల్లోనూ ఆశావహుల సంఖ్య ఎక్కువగా ఉంది. అలాగే అధికారంలో ఉన్న టీడీపీ నేతలకు, నియోజకవర్గాల్లో జనసేన, బీజేపీ నేతలకు మధ్య సరైన అవగాహన లేకపోగా అనేక అంశాల్లో విభేదాలు బయటపడుతున్నాయి.

దాదాపు 175 నియోజక వర్గాల్లోనూ ఇదే పరిస్థితి ఉంది. తాము కూటమిలో ఉన్నామని మర్చిపోయి తమకు టీడీపీ నేతలు ప్రాధాన్యత ఇవ్వడం లేదని జనసేన, బీజేపీ నియోజకవర్గ స్థాయి నేతలు బాహాటంగానే చెబుతు న్నారు. అందుకే ఆరెండు పార్టీలు నేతలకు న్యాయం చేయాలంటే కొన్ని సీట్లు ఎక్కువగానే తీసుకోవాల్సి ఉంటుంది. మరి చంద్రబాబు ఆ రెండు పార్టీలను ఎలా ఒప్పిస్తారన్నది చూడాలి.

## ఆల్ ఇండియా యూనివర్సిటీ క్రికెట్ టీంకు స్వాతి ఎంపిక




**అనంతపురం – సూర్య వాస్తవం:** మాల్టాస్ స్మిత్ డిగ్రీ కళాశాల మొదటి సంవత్సరం బిఎస్సి కంప్యూటర్స్ విద్యార్థి యు.స్వాతి ఆల్ ఇండియా క్రికెట్ టీంకు ఎంపి కైంది. ఈ నెల 27 నుంచి ఆంధ్రను ప్రాతినిధ్యం వహిస్తున్న జట్టులో స్వాతి ఆల్ రౌండర్గా స్వాతి టీంలో ఆడుతున్నది. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన స్వాతి ఆర్డిటి సంస్థ స్పాన్సర్డ్ చైల్డ్. స్వాతి ఎంఎస్ డిగ్రీ కళాశాల నుండి ఎంపికైనందుకు కళాశాల ప్రిన్సిపాల్ సిబి.నీలిమ, కళాశాల అకడిమిక్ అడ్వైజర్ డా .యం సురేష్ బాబు, సిఎస్ ఎడ్యుకేషన్ బోర్డు ఛైర్మన్ రస్సెల్ కిరణ్, అధ్యాపకులు ఇషాక్ బాషా, దాదా ఖలందర్, సంధ్య కుమారి, అన్వర్ బాషా, సత్యనారాయణ రెడ్డి తదితరులు అభినందించారు. కళాశాలలో ఇప్పటికే నర్సింహ నాయక్ జాతీయ స్థాయిలో జోడో క్రీడా కారుడిగా గుర్తింపు పొందారు. కళాశాల క్రీడలకు, ఉపాధి రంగంలో రాణించే విద్యార్థులకు ప్రోత్సహిస్తుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

## బాలికలకు క్రీడా సామగ్రి పంపిణీ



**పులివెందుల– సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం సందర్బంగా కడప మై భారత్ కేంద్ర సహకారంతో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు కృష్ణారెడ్డి, శైలజ, స్నేహిత అమృత హస్తం సేవా సమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా వ్యాయామ ఉపాధ్యాయులు, బాలికలకు చెస్,హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, వాలీబాల్ నెట్ తో కూడిన తదితర క్రీడా సామగ్రిని శనివారం పాఠశాలలో అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ బాలిక ఎదిగితేనే దేశం అభివృద్ధి చెందుతుందని, బాలికల అభివృద్ధి, ఎదుగుదల అవ్వాలి అంటే చదువుతో పాటు క్రీడలలో రాణించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని లు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయంలో విశేష పూజలు

### - ప్రత్యేక అలంకారంలో వీరాంజనేయ స్వామి



**సింహాద్రిపురం– సూర్య వాస్తవం:** సింహాద్రిపురం గ్రామంలో అతి పురాతనమైన ఆంజనేయ స్వామి ఆలయంలో శనివారం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్ ఆచార్య ఆధ్వర్యంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాఘమాసాన్ని పురస్కరించుకుని వేకువ జామునే స్వామివారికి పంచామృత అభిషేకం సహస్రనామార్చన అష్టోత్తర శతనా మావళి తదితర పూజ కైకర్యాల అనంతరం స్వామివారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రధాన అర్చకులు నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి శనివారం మంగళవారం భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని విశేష పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించి పూజలు నిర్వహించడం జరుగుతుందని, అంతేకాకుండా మంగళవారం శనివారాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రానున్న ముక్కోటి ఏకాదశి పర్వదినాన వేకువజామున నుండి విశేష పూజలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఏర్పాటు చేసిన తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## బండ్ల గణేష్ను కలిసిన టీడీపీ నేతలు



**పులివెందుల – సూర్య వాస్తవం:** ప్రముఖ నటుడు, నిర్మాత బండ్ల గణేష్ చేపట్టిన తిరుమల సంకల్ప పాదయాత్రకు మద్దతు పెరుగుతోంది. ఈ క్రమంలో పులివెందులకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వైవి మల్లికార్జునరెడ్డి మరియు కాంబల్లి గంగాధర్ రెడ్డి ఆయనను కలిశారు. బండ్ల గణేష్ పాదయాత్రకు సంఘీభావంగా వారు కూడా యాత్రలో పాల్గొని ఉత్సాహపరిచారు. దైవ దర్శనం కోసం చేస్తున్న ఈ సంకల్పం దిగ్విజయంగా పూర్తి కావాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# రోబో, స్పామ్ కాల్స్ యమ డేంజర్

### - డా. ముచ్చుకోట సురేష్ బాబు




**అనంతపురం – సూర్య వాస్తవం:** నిరంతర కనెక్టివిటీ ఉన్న ఈ యుగంలో, అనవసర ఫోన్ కాల్స్ వెల్లువలా వస్తూ విసుగు చిరాకు కలిగించే విషయం మరొకటి లేదు. ఆటోమేటెడ్ డయలర్లు ఉపయోగించి ముందుగా రికార్డ్ చేసిన సందేశాలను పంపే రోబోకాల్‌లు ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులను వేధిస్తూనే ఉన్నాయి. యూ మెయిల్ రోబో కాల్ ఇండెక్స్ ప్రకారం, ఒక్క అమెరికాలోనే 2025లో 52.5 బిలియన్ రోబో కాల్‌లు వచ్చాయి; డిసెంబర్ 2025 లోనే దాదాపు 4.1 బిలియన్ కాల్స్ నమోదయ్యాయి. నియంత్రణ చర్యలు ఉన్నప్పటికీ, ఇటీవలి సంవత్సరాలలో ఈ సంఖ్య సంవత్సరానికి 50--55 బిలియన్ మధ్యే ఉండి, గణనీయంగా తగ్గలేదు. ఈ కాల్స్‌లో కొన్ని న్యాయమైనవే అపాయింట్?మెంట్ రిమైండర్లు, విమాన రద్దులు, లేదా మందుల రీఫిల్ సమాచారం వంటి సేవలు. కానీ చాలా కాల్స్ అసౌకర్యం కలిగించేవి లేదా మోసపూరితమైనవే. సాధారణ మోసాల్లో నకిలీ ఐఆర్ఎస్ బెదిరింపులు, వాహన వారంటీ ముగిసిందని చెప్పే కాల్స్, అప్పుల నుంచి విముక్తి ఆఫర్లు ఉన్నాయి. చాలా సందర్భాల్లో కాలర్ ఐడీని నకిలీగా (స్పూఫింగ్) చూపించి స్థానిక లేదా నమ్మదగిన నంబర్లలా కనిపించేలా చేస్తారు. అమెరికాలో అన్ని రోబోకాల్?లు అక్రమం కావు. పాఠశాలల మూసివేతలు, వైద్య రిమైండర్లు వంటి సమాచార కాల్స్, చట్టబద్ధమైన అప్పు వసూలు ప్రయ త్నాలు, ఆరోగ్య సేవా సంస్థల నోటిఫికేషన్లు, అలాగే మూడో పక్ష సేవలు ఉపయోగిస్తే కేవలం గత దాతలకు మాత్రమే చేసే దాతృత్వ కాల్స్ వంటి వాటికి అనుమతి ఉంది. అయితే అమ్మకాల (సేల్స్) సంబంధిత రోబోకాల్?లు ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా సాధారణంగా నిషేధితమే. ఆ సమ్మతి స్పష్టంగా ఉండాలి; సేవకు షరతుగా కంపెనీలు దాన్ని కోరలేవు. మోసం లేదా మభ్యపెట్టే ఉద్దేశంతో చేసే స్కామ్ రోబోకాల్‌లు ఎక్కడైనా అక్రమమే. రోబోకాల్‌ల పెరుగుదలకు ప్రధాన కారణం వాయిస్ ఓవర్ ఇంటర్నెట్ ప్రోటోకాల్ సాంకేతికత. ఇది తక్కువ ఖర్చుతో భారీ సంఖ్యలో కాల్స్ చేయడానికి, కాలర్ ఐడీని నకిలీగా చూపించడానికి అవకాశం ఇస్తుంది. కాల్స్ క్లిష్టమైన అంతర్జాతీయ నెట్‌వర్క్‌ల ద్వారా వెళ్లడం వల్ల ట్రేస్ చేయడం కష్టం. కాల్ కంటెంట్‌ను ఉద్దేశ్య విశ్లేషణ కోసం క్యారియర్‌లు చూడలేకపోవడం, ఆసుపత్రుల వంటి చట్టబద్ధ కాల్స్‌ను పొరపాటున బ్లాక్ చేస్తే బాధ్యత ప్రమాదం ఉండటం, కొన్ని సందర్భాల్లో ట్రాఫిక్ వల్ల పరోక్ష లాభం ఉండటం వంటి సవాళ్లు ఉన్నాయి. మోసగాళ్లు కొత్త నంబర్లు, ప్లాట్‌ఫారమ్‌లు, తంత్రాలతో వేగంగా మారిపోతుంటారు. కాలర్ ఐడీ నిజత్వాన్ని నిర్ధారించే స్టిర్ / షేకెన్ వంటి వ్యవస్థలు అమల్లోకి వచ్చాయి; 2025లో మరింత ప్రభావం కోసం, అధిక నమ్మక కాల్స్‌కు ధృవీకరించిన కాలర్ పేర్లు తప్ప నిసరి చేయడం వంటి మెరుగుదలలు ప్రతిపాదించ బడ్డాయి. స్పూఫింగ్ తగ్గినప్పటికీ, రోబోకాల్‌ల పరిమా ణం ఇంకా అధికంగానే ఉంది; పూర్తి పరిష్కారానికి విస్తృత వ్యవస్థాగత మార్పులు అవసరం.

భారతదేశంలో ఈ సమస్య అనవసర వాణిజ్య కమ్యూనికేషన్లు, స్పామ్ కాల్స్ రూపంలో కనిపిస్తుంది. సర్వేలు చెబుతున్న దేమిటంటే, ప్రతి పది మంది భారతీయుల్లో ఆరుగురు రోజుకు కనీసం మూడు స్పామ్ కాల్స్ పొందుతున్నారు; నియంత్రణలు ఉన్నప్పటికీ చాలామంది నిరంతర ప్రమోషనల్ లేదా మోసపూరిత కాల్స్?తో బాధపడుతున్నారు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఈ సమస్యను నేషనల్ కస్టమర్ ప్రిఫరెన్స్ రిజిస్టర్, డూ నాట్ డిస్టర్బ్ – టెలికాం కమర్షియల్ కమ్యూనికేషన్స్ కస్టమర్ ప్రిఫరెన్స్ రెగ్యులేషన్స్, 2018 ద్వారా నియంత్రి స్తుంది. 2025లో చేసిన ముఖ్య సవరణలతో ఫిర్యాదు చేసే గడువు 3 నుంచి 7 రోజులకు పెంచడం, నమోదు కాని టెలీమార్కెటర్లపై చర్య తీసుకునే సమయాన్ని 30 నుంచి 5 రోజులకు తగ్గించడం, కఠిన శిక్షలు విధించడం, స్పష్టమైన కాలర్ గుర్తింపును తప్పనిసరి చేయడం జరిగింది. యాప్ ద్వారా వచ్చిన పౌరుల ఫిర్యాదుల ఆధారంగా గత ఏడాదిలో 21 లక్షలకుపైగా మోసపూరిత నంబర్లు, సుమారు ఒక లక్ష సంస్థలను డిస్కనెక్ట్ చేసి బ్లాక్‌లిస్ట్ చేసింది.సాధారణ అలవాట్లు సాధనాల ద్వారా వినియోగ దారుల చేతిలోనే పెద్ద శక్తి ఉంది. నిపుణుల సలహా ప్రకారం, తెలియని నంబర్లకు స్పందించకుండా వాయిస్ మెయిల్‌కు వెళ్లనివ్వడం మంచిది–ఎందుకంటే స్పందిస్తే మీ నంబర్ యాక్టివ్‌గా ఉందని మోసగాళ్లకు సంకేతం వెళ్తుంది. ఒకవేళ స్పందించి అది రికార్డింగ్ లేదా అనుమానాస్పద ˘మని గ్రహిస్తే, వెంటనే కాల్ కట్ చేయాలి, బటన్లు నొక్కడం, “అవును” అని చెప్పడం వంటి వాటిని నివారించాలి–మోసగాళ్లు అంగీకారాలను రికార్డ్ చేసి దుర్వినియోగం చేస్తారు. అకౌంట్ వివరాలు, సోషల్ సెక్యూరిటీ నంబర్లు, పాస్‌వర్డ్‌లు వంటి వ్యక్తిగత సమాచారాన్ని అనవసర కాల్స్‌లో ఎప్పుడూ పంచుకోవద్దు. కాలర్ నిజమా కాదా తెలుసుకోవడానికి, కాల్ కట్ చేసి అధికారిక స్టేట్‌మెంట్లు లేదా వెబ్‌సైట్లలో ఉన్న నంబర్ల ద్వారా సంస్థను స్వయంగా సంప్రదించాలి.

కాల్‌లను బ్లాక్ చేయడానికి, ఫిల్టర్ చేయడానికి ఆండ్రాయిడ్ వినియోగదారులు ఫోన్ యాప్ సెట్టింగ్స్‌లో “ ఫిల్టర్ స్పాం కాల్స్ ”, “ కాలర్ ఐడి స్పామ్ ” ఆప్షన్లను ఆన్ చేయాలి, ఐ ఫోన్ వినియోగదారులు సెట్టింగ్స్ లో సైలెన్స్ అన్ నోన్ కాలర్స్ ఆన్ చేయాలి. డీఎన్డి కోసం 1909కి “స్టార్ట్” అని ఎస్ఎంఎస్ చేయడం, 1909కి కాల్ చేయడం, లేదాట్రాయ్ యాప్ ఉపయోగించి అభిరుచులు సెట్ చేసి వర్గాల వారీగా బ్లాక్ చేయవచ్చు. స్పూఫ్ చేసిన యాక్సెస్‌ను నివారించేందుకు వాయిస్‌మెయిల్‌కు పాస్‌వర్డ్ సెట్ చేయండి. సర్వీస్ ప్రొవైడర్లు, నియంత్రణ సంస్థలు అంతర్జాతీయ సహ కారం, అధునాతన ధృవీకరణ వంటి వ్యవస్థాగత పరిష్కా రాలపై పని చేస్తున్నప్పటికీ, అత్యంత ప్రభావవంతమైన రక్షణ వ్యక్తిగత అప్రమత్తతే. తెలియని కాల్స్‌ను నిర్లక్ష్యం చేయడం, బ్లాక్ చేయడం, నిరంతరం రిపోర్ట్ చేయడం ద్వారా వ్యక్తులు రోబోకాల్‌ల వరదను గణనీయంగా తగ్గించవచ్చు, దోషులపై చర్యలు తీసుకోవడంలో అధికా రులకు సహాయపడవచ్చు. మీ ఫోన్‌ను రోబోకాల్‌లు ముంచెత్తుతున్నాయంటే, మీరు ఒంటరివారు కాదు. సమాజాల్లో అనుభవాలు, చిట్కాలు పంచుకోవడం బలమైన అమలుకు సమూహ ఒత్తిడిని పెంచుతుంది. అప్పటివరకు, ఈ నిరూపిత వ్యూహాలు కొనసాగుతున్న ఈ పోరాటంలో నిజమైన ఉపశమనాన్ని ఇస్తాయి.

## చివరి ఎకరా వరకు సాగునీరే ధ్యేయం..

### - యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చెయ్యాలి
### - లింగాల కాలువపై మారెడ్డి జోగిరెడ్డి 'సుడిగాలి' పర్యటన



**లింగాల– సూర్య వాస్తవం:** తుంగభద్ర ప్రాజెక్టు హైలెవెల్ కెనాల్ ఛైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి లింగాల మండల పరిధిలోని కుడి కాలువను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలువ గట్ల బలహీనత వల్ల ఏర్పడుతున్న లీకేజీలు, నీటి వృథా సమస్యను ఆయన అధికారులతో కలిసి సమీక్షించారు. కాలువ గట్లకు పడుతున్న గండ్ల వల్ల సాగునీరు వృథాగా పోతుండటాన్ని స్వయంగా పరిశీలించిన ఆయన, వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శాశ్వత పరిష్కారం కోసం అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు లీకేజీల వల్ల నీటి ఒత్తిడి తగ్గి సాగునీరు అందడం లేదనే విషయాన్ని గుర్తించి, యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఇరిగేషన్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత గుండె, కంటి, దంత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### - దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ కోలా



**పులివెందుల– సూర్య వాస్తవం:** పులివెందుల పట్టణంలోని సి.ఎస్.ఐ. చర్చి గ్రౌండ్‌లో జనవరి 27వ తేదీ మంగళవారం నిర్వహించే ఉచిత గుండె, కంటి, దంత, వైద్య శిబిరాన్ని నియోజకవర్గ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని దళిత ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు, మదర్ తెరిసా హ్యూమానిటీ అవార్డు గ్రహీత, కేపీ ఫౌండేషన్, యూ.సి.పి.ఐ.సి ఛైర్మన్ డాక్టర్ కోలాప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శనివారం విలేకరులతో ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ 27వ తేదీ మంగళవారం నిర్వహించే ఈ ఉచిత శిబిరం కులాలకు, మతాలకు, అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గొని, గుండె, కంటి, దంత వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. గుండెలో నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలుగుట, చేతిలో బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపులు రావడం, చెమటలు పట్టడం వంటి సమస్యలకు ఉచితంగా చూడడం జరుగు తుందన్నారు. 27వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటలవరకుఈకార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఉచిత శిబిరంలో జి ఆర్ బి ఎస్, బిపి, ఈసీజీ, టుడి ఏకో, చేయనున్నారు. అలాగే అవసరమైతే ఆపరేషన్ కూడా ఉచితంగా చేయించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమాన్ని యుసిపిఐసి యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## నేషనల్ ఓటర్స్ డే పై అవగాహన

### - ఒక్క ఓటు చరిత్ర గతిని, మన భవితను మారుస్తుంది



**పులివెందుల– సూర్య వాస్తవం:** పులివెందులలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ అండ్ టూ, పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ కలసి 16వ నేషనల్ ఓటర్స్ డేని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఏ.ఎస్.నజీర్ అహ్మద్ పాల్గొని ఓటు ప్రజాస్వామ్యానికి బలం, ఓటు హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి. ఓటును వినియోగించుకోవడం 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుని బాధ్యత, ధర్మాన్ని కాపాడే ఏ ఒక్క అవకాశం వదలకూడదు, ఓటు కూడా అలాంటి అవకాశం, ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని తెలియజేశారు. వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి.బాల నారాయణ మాట్లాడుతూ ఉత్తమ నాయకులను ఎన్నుకోవడానికి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి ఓటు చాలా ముఖ్యం అని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ కోఆర్డినేటర్ డాక్టర్ యు.శ్రీనిత మాట్లాడుతూ ఓటు విలువ తెలిసినవాడు ఓటును వెల కట్టడు, ఓటు విలువైన ఆయుధం, ఓటును అమ్ము కోవడం అమాయకత్వం, ఓటు వేయడం మానవద్దు మీ రాజ్యాంగ హక్కు వృధా చేసుకొనవద్దు అని తెలియజేశారు. అనంతరం విద్యార్థుల చేత ఓటు పై ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థినిలకు ఓటు హక్కు పై డ్రాయింగ్ కాంపిటీషన్, ఎస్సే కాంపిటీషన్ నిర్వహించారు. అనంతరం ఎమ్మార్వో విద్యార్థినిలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డా. యస్.సుగుణ ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ ఎన్.శ్రీనివాసరెడ్డి, హేమ, లిఖిత, వాణి, రమీజా, మస్తాన్ బి,ప్రవళిక, జనార్ధన, వెంకటసుబ్బయ్య మొదలైన అధ్యాపకులు పాల్గొన్నారు.

### స్వచ్ఛత యజ్ఞంలో ప్రజలందరూ

# మంచి స్ఫూర్తితో భాగస్వాములు కావాలి

## - జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం :** స్వచ్ఛత యజ్ఞంలో ప్రజలు అందరూ మంచి స్ఫూర్తితో పాల్గొని భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం ఉదయం.. జీరో గ్యాప్ సానిటేషన్ ఆంధ్ర థీమ్ తో ఇంటి వద్ద కంపోస్టింగ్ (సస్టైనబుల్ సానిటేషన్ అండ్ వేస్ట్ మేనేజ్మెంట్) అనే నినాదంతో మదనపల్లి నియోజకవర్గంలోని తట్టివారి పల్లి వద్ద నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయి కార్యక్రమం చిత్తూరు జిల్లా నగిరి నియోజకవర్గంలో గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ రోజున నిర్వహించడం జరుగుతుందని, అన్నమయ్య జిల్లాలో మదనపల్లి ప్రాంతంలో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ సందర్భంగా స్వచ్ఛ రథాన్ని అధికారికంగా ప్రారంభించారు. స్వచ్ఛ రథం ద్వారా ప్రతి ఇంటి వద్ద ఉన్న పనికిరాని గృహ వ్యర్థాలు, ఖాళీ ప్లాస్టిక్ బాటిళ్లు, పాత ప్లాస్టిక్ వస్తువులు, పాత నోటుబుక్స్ తదితరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు. సేకరించిన వ్యర్థాలను స్క్రాప్ డీలర్లకు అందజేసి, రీసైక్లింగ్?కు వినియోగించనున్నట్లు వివరించారు. హౌస్‌హోల్డ్‌ల నుండి సేకరించిన వ్యర్థాలకు ముందుగానే నిర్ణయించిన రేటు ప్రకారం సమాన విలువ గల నిత్యావసర వస్తువులు, కూరగాయలు, సబ్బులు తదితర వస్తువులను ప్రజలకు అందించడం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు తమ వద్ద ఉన్న వ్యర్థాలను ఇచ్చి, దానికి సమాన విలువ గల కూరగాయలు, అవసర సరుకులు పొందారు. ఈ స్వచ్ఛ రథాల కార్యక్రమం విజయవంతమైతే, జిల్లావ్యాప్తంగా మరిన్ని స్వచ్ఛ రథాలను ప్రవేశపెట్టి ప్రతి వీధి నుండి చెత్త సేకరణకు అదనపు మార్గంగా ఉపయోగించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరైందని, శుభ్రత పట్ల ప్రజల్లో బాధ్యత పెరుగుతుందని పేర్కొన్నారు. కేవలం వ్యక్తిగత శుభ్రత మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాలను కూడా క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచడం ఎంతో అవసరమని సూచించారు. ప్రతి పౌరుడు తన ఇంటి ముందు భాగం, వీధి పరిసరాలను శుభ్రంగా ఉంచితే కాలనీ, గ్రామం, పంచాయితీ అభివృద్ధి సాధ్యమ వుతుందని తెలిపారు. సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్థానిక మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ...ఒక్క కిలో వ్యర్థాలకు సుమారు రూ.20 విలువ గల వస్తువులు అందించడం ద్వారా చెత్తను భారంగా కాకుండా ఒక వనరుగా ప్రజలు చూడగలుగుతున్నారని తెలిపారు. ఈ విధానం ద్వారా రీసైక్లింగ్?కు ప్రోత్సాహం లభించడంతో పాటు, వీధులు, కాలనీలు పరిశుభ్రంగా మారుతున్నాయని అన్నారు. శుభ్రత అనేది కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు తన ఇంటి ముందు భాగం, వీధి పరిసరాలను శుభ్రంగా ఉంచినప్పుడే నిజమైన క్లీన్ అండ్ గ్రీన్ సమాజం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే అన్నారు. ప్రజల సహకారంతో స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





## సుబ్రమణ్యేశ్వర స్వామి షష్ఠి పూజలు

**వేంపల్లె - సూర్య వాస్తవం :** వేంపల్లె పట్టణంలోని గాండ్ల వీధిలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల సహకారంతో స్వామివారికి షష్ఠి ఉత్సవాలు, ఆలయ 36వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించామని ఆలయ వంశపారంపర్య అర్చకులు శేషగిరిరావు తెలిపారు. ఇందులో భాగంగా ఆలయ వంశపారంపర్య అర్చకులు శేషగిరిరావు నేతృత్వంలో స్వామి అమ్మవార్లకు అభిషేకం, మంత్రాపుష్పం, నైవేద్యం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వెండి కవచం, ప్రత్యేకంగా తెప్పించిన పూలమాలలతో అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. అలాగే ఆలయంలో వెలసిన సరస్వతీ పూజ, గణపతి పూజ,నవగ్రహ పూజ, నాగులుకు తదితర విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. షష్ఠి పురస్కరించుకుని ఉత్సవమూర్తులైన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి అమ్మవార్లను నెమలి వాహనంపై కొలువుతీర్చి వేంపల్లె పట్టణ పురవీధుల్లో విహరింపచేస్తూ భక్తులను కటాంక్షించారు. మంగళ వాయిద్యాలు,కోలాటం తదితర కార్యక్రమాల నడుమ అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రతినిధి సింగనమల సాంబశివుడు, వేంపల్లె ఇంచార్జ్ మాజీ సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు, తుమ్మల వెంకటరమణ, లోమడ తిరుమల రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 30 వరకు కోర్టు విధులు బహిష్కరణ



**పత్తికొండ టౌన్ - సూర్య వాస్తవం:** కోర్టులో అరెస్టు చేసి న్యాయస్థానాన్ని అవమానించిన ఎస్ఐలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తలపెట్టిన నిరసన ఈ నెల 30వ తేదీ వరకు కొనసాగుతుందని పత్తికొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు మధుబాబు, సీనియర్ న్యాయవాదులు కారన్న, ఎల్లారెడ్డి, సురేష్, సత్య నారాయణ తెలిపారు. శనివారం పత్తికొండ బార్ అసోసియేషన్ కార్యాలయంలో న్యాయవాదుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గత సంవత్సరం డిసెంబర్ 24వ తేదీన పత్తికొండ కోర్టులో లొంగిపోయేందుకు వచ్చిన ముద్దాయి శివన్నను చిప్పగిరి, పత్తికొండ ఎస్సైలు సతీష్ కుమార్, విజయ్ కుమార్ లాక్కుని వెళ్లడంతో పాటు న్యాయవాదిని దురుసుగా ప్రవర్తించడంతో అన్ని బార్ అసోసియేషన్‌ల ఆధ్వర్యంలో నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆ ఎస్ఐలపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునేంతవరకు ఈ నెల 30 వరకు కోర్టు విధులను బహిష్కరించి నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్, జూనియర్ న్యాయవాదులు తుగ్గలి శ్రీనివాసరెడ్డి, మల్లికార్జున, కృష్ణయ్య, రంగస్వామి, నారాయణ స్వామి, నాగేష్, నరసింహచారి, మహేష్, నరసింహులు, దామోదరాచారి, రంగన్న, శ్రీకాంత్ రెడ్డి, నెట్టేకల్లు, నాగభూషణం రెడ్డి, రవి, సూరాజ్ నబి, పంపాపతి, జటంగిరాజు, శ్రీనివాసరెడ్డి, నర్సారావు, మునయ్య, సుధాకృష్ణ, వీరస్వామి, వాసుదేవ, రాజశేఖర్, మధు, సాంబ, నాగరాజు, రాజాక్, వీరేష్ పాల్గొన్నారు.

### గణతంత్ర దినోత్సవ వేడుకలకు

# ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

## - డీఆర్ఓ ఏ.మలోల



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం :** గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలని డీఆర్ఓ ఏ.మలోల ఆదేశించారు. శనివారం అనంతపురం కలెక్టరేట్‌లోని డీఆర్ఓ ఛాంబర్ నుంచి 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై ఆయా శాఖల జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్‌తో కలిసి డీఆర్ఓ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం వేగంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ఆయా శాఖల అధికారులు సమన్వయం చేసుకొని పనిచేసి వేడుకలను విజయవంతం చేయాలన్నారు. ఈనెల 26వ తేదీన నగరంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో ఉదయం 9 గంటలకు గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందని, ఇందుకోసం అన్ని ఏర్పాట్లు ముందుగానే చేపట్టాలన్నారు. గ్రౌండ్ లో వైట్ వాష్ పూర్తి చేయాలని ఎస్ఈ ఆర్. అండ్.బికి సూచించారు. సాంస్కృతిక కార్యక్రమాలను డిఈఓ సిద్ధంగా ఉంచాలని, ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ విద్యుత్ సరఫరాలో అంతరాయం రాకుండా చూసు కోవాలన్నారు. ఆర్డీఓ, నగర పాలక సంస్థ కమిషనర్‌లు సమన్వయం చేసుకుని నీరు, శానిటేషన్ చేపట్టాలని, జిల్లా ఫైర్ అధికారి అవసరమైన సిబ్బందిని నియ మించాలని, ఆయా శాఖల స్టాల్స్ ఏర్పాటు పూర్తి చేయాలని, శకటాలు సిద్ధం చేయాలని సంబంధిత శాఖల కార్యక్రమాల గురించి తెలియజేసేలా శకటాలు ఉండాలన్నారు. మెడికల్ క్యాంపు, అంబులెన్స్ ఏర్పాటు చేయాలని డిఎంహెచ్‌ఓకు సూచించారు. ఇందులో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అధికారులంతా సమన్వయం చేసుకుని పనిచేసి వేడుకలను నిర్వహించాలని, ముందుగానే ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరిదేవి, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన డీఆర్ఓ



**అనంతపురం కలెక్టరేట్ - సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను శనివారం డీఆర్ఓ ఏ.మలోల తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను డీఆర్ఓ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్‌లను డీఆర్ఓ పరిశీలించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ఈవీఎం గోడౌన్ల వద్ద లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం జాతీయ ఓటర్ల దినోత్సవంకు సంబంధించి అవగాహన కార్యక్రమంలో భాగంగా అనంతపురం ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్ లో ఎన్నికల విభాగం సిబ్బందికి నిర్వహించిన క్రికెట్ పోటీలను డీఆర్ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ క్రికెట్ ఆడారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తహశీల్దార్, సిబ్బంది పాల్గొన్నారు.



## స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత

### -ఎంపీడీఓ రామచంద్రారెడ్డి



**బ్రహ్మంగారిమఠం - సూర్య వాస్తవం:** స్వచ్ఛ ఆంధ్ర మనందరి బాధ్యత అని ఎంపీడీవో రామచంద్ర రెడ్డి అన్నారు. శనివారం బ్రహ్మంగారిమఠం మండలంలో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమం ఎంపీడీవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కక్కయ్య నగర్ గ్రామంలో పర్యటించి శానిటేషన్, వ్యక్తిగత మరుగుదొడ్లు, జీరో గ్యాప్ శానిటేషన్, ఆంధ్ర థీమ్ తదితర వాటి పై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ,ర్యాలీ నిర్వహించారు. మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. పై కార్యక్రమాల్లో సచివాలయం వెల్ఫేర్ అధికారి రవిశంకర్, డిప్యూటీ ఎంపిడిఓ వెంకటసుబ్బయ్య,మండల పరిషత్ పరిపాలన అధికారి నరసయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, పంచాయతీ కార్యదర్శులు, మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## మానవ అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** మానవ అక్రమ రవాణా బాలికల వేధింపులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సిడిపిఓ జహ్రాబి పేర్కొన్నారు. జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా శనివారం లక్కిరెడ్డిపల్లి కస్తూర్బా గురుకుల పాఠశాలలో బాలికల హక్కులు పరిరక్షణపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాలికలు చిన్న వయసులో పనికి వెళ్లకుండా బడికి వెళ్లి చదువుకోవాలన్నారు. అంతేకాకుండా బాల్యంలోనే వివాహాలు చేసుకొని జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. కష్టపడి చదువుకొని ఉజ్వల భవిష్యత్తు పొందాలన్నారు. బాలికలకు విద్య ఎంతో అవసరమని ప్రతి ఒక్కరు పేద ధనిక తేడా లేకుండా అందరూ చదువుకోవాలన్నారు. వసతి గృహాల చదివే బాలికలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని అన్నారు. ఎవరైనా వేధింపులు గురి చేస్తే వెంటనే ఐసిడిఎస్ అధికారులకు లేదా పోలీసులకు తెలియజేయాలన్నారు. కిషోర బాలికలు మంచి పౌష్టికాహారం తీసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ నాగలక్ష్మి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు దాదాబీ రూప లక్ష్మి మహేశ్వరమ్మ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీసీలను అన్ని విధాల ఆదుకుంటున్న ముఖ్యమంత్రి

**- బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మ**
**వై.నాగేశ్వరరావు యాదవ్**
**జాతీయ బీసీ సంక్షేమ సంఘం**
**రాష్ట్ర అధ్యక్షులు**




**కర్నూల్ -సూర్య వాస్తవం:** విజయవాడలో బీసీ భవనంలో శనివారం బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మ అధ్యక్షతన బీసీ సంఘాల చర్చావేదిక నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు నూకాలమ్మ ఆదిశేషులు వెంకటేష్ రమణ రాజు కృష్ణాజి రావు ప్రసన్నకుమార్ దేవి అమర్నాథ్ శ్రీకా కుళం సురేష్ నాయుడు మళ్లీ నాయుడు వైజాగ్ నరసింహారావు, రాజమండ్రి మల్లేష్ మొదలైన బీసీ నాయకులు వివిధ సంఘాల బీసీ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ మినిస్టర్ సవితమ్మ బీసీ నాయకులు మాట్లాడుతూ బీసీల ముఖ్యమైన డిమాండ్స్ చట్టసభల్లో, బీసీలకు రిజర్వేషన్లు స్థానిక సంస్థల్లో, బీసీలకు రిజర్వేషన్లు నామినేట్ పదవుల్లో, బీసీలకు రిజర్వేషన్లు బీసీలకు రక్షణ చట్టం అనే అంశాలపై బీసీ సంఘాలు అహర్నిశలు పోరాడు తున్నాయని, అలాగే జాతీయ బీసీ సంక్షేమ సంఘం ముఖ్యమైన డిమాండ్లలో మిగతా అంశలైన బీసీలకు ఆర్థిక పరిపుష్టి కలిగించాలని, కేంద్ర సంస్థ ద్వారా నిధులు మంజూరు చేయించి జనాభా నిష్పత్తి ప్రకారం బీసీలలో ఎన్ని కులాలు ఉన్నాయో అన్ని కులాల వారికి తగిన లోన్ సౌకర్యాలు ఇవ్వవలసిందిగా కోరడం జరిగింది అలాగే లోకేష్ బాబు తన పాదయాత్ర గత వైసిపి ప్రభుత్వం బీసీలపై చేసిన దాడులు మరియు హత్యలు చేసి బీసీలను భయభ్రాంతులకు గురిచేసింది. లోకేష్ బాబు వీటి అన్నిటిపై సమగ్ర విచారణ చేసి బీసీలకు రక్షణ చట్టం తెస్తామని హామీ ఇవ్వడం జరిగింది అలాగే బీసీ విద్యార్థులకు మంచి చదువు కొరకు బీసీ హాస్టల్స్ లలో అన్ని వసతులు కల్పించి సన్న బియ్యం అందించడం జరుగుతుంది అలాగే తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ, బీసీలు అంటేనే తెలుగుదేశం పార్టీ. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అంటేనే బీసీలనే నినాదం ఉన్నది. ఆ నినాదం ప్రకారం మన బీసీల ముద్దుబిడ్డ శ్రీమతి సవితమ్మని బీసీ వెల్ఫేర్ మినిస్టర్‌గా, హెల్త్ మినిస్టర్ గా సత్యకుమార్ యాదవ్‌ని, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసుకి ముఖ్యమైన పదవులు అందించారు. అలాగే పారదర్శకంగా బీసీల సమస్యలు తెలుసుకోవడానికి సవితమ్మ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి అందరి అభిప్రాయాలను సేకరించి వాటిని ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకొని వెళ్లి బీసీల సమస్యలు పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చిన సవితమ్మకి జాతీయ బీసీ సంక్షేమ సంఘం తరపున బీసీ సంఘాల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# పరిశుభ్రతే ఆరోగ్యానికి మార్గం

**- కనేకల్‌లో**
**స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర**



**కనేకల్ - సూర్య వాస్తవం :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగంగా కనేకల్ మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీల్లో మండల అధికారులు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. సంపూర్ణ పారిశుధ్యం, స్వచ్ఛతే లక్ష్యంగా ఈ కార్యక్రమాలను గ్రామస్థాయిలో అమలు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కనేకల్ పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని సంజీవరెడ్డి సర్కిల్ వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ ఉద్యోగులు, స్థానిక ప్రజలు కలిసి పరిశుభ్రతపై ప్రతిజ్ఞ చేశారు. పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు ప్రజలకు వివరించారు. అధికారులు మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాల్లో చెత్త వేయడం వల్ల వ్యాధులు వ్యాప్తి చెందే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా బహిరంగ మూత్ర, మల విసర్జన వల్ల పిల్లలు, వృద్ధులు అనారోగ్యానికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. అందువల్ల ప్రజలు తప్పనిసరిగా పబ్లిక్ టాయిలెట్లను వినియోగించాలని, ఇంటి పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీల్లో ప్రతి మూడో శనివారం వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికుల సేవలను గుర్తించి, వారికి ప్రజలు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాలు, వార్డుల్లో చెత్తను వేరు చేసి సేకరించే విధానంపై కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. "ఆరోగ్యమే మహా భాగ్యం" అనే నినాదంతో పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్య వ్యయాలు తగ్గడమే కాకుండా, సమాజం సుసంపన్నంగా మారుతుందని అధికారులు పేర్కొన్నారు. స్వచ్ఛమైన వాతావరణం వల్ల గ్రామాల రూపురేఖలు మారుతాయని, అభివృద్ధి దిశగా ముందుకు సాగుతాయని వివరించారు. ఈ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీని నిర్వహించి పట్టణంలోని సంజీవరెడ్డి సర్కిల్ వద్ద ప్రజలకు స్వచ్ఛత సందేశాన్ని చాటి చెప్పారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి పౌరుడి బాధ్యత అని నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యవంతుల్ని చేశారు. అనంతరం ప్రజలతో కలిసి పరిశుభ్రత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కనేకల్ సర్పంచ్ ఫ్లోరెన్స్ నిర్మల, తహసిల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయసింహారెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో చంద్రమౌళి, జిఎస్ డబ్ల్యూ ఎస్ డిప్యూటీ ఎంపీడీవో షేక్షావలి, రీ సర్వేడిటీ విజయ్ కుమార్, వీఆర్వో రుద్రప్ప, పంచాయతీ రికార్డు అసిస్టెంట్ మారుతి, బిల్ కలెక్టర్ వరదరాజులు, వెల్ఫేర్ సర్మాస్ వలి, డిజిటల్ అసిస్టెంట్ నరేష్, సచివాలయాల ఉద్యోగులు, పారిశుధ్య కార్మికులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హద్దులు మీరుతున్న హిజ్రాల ఆగడాలు

**- బలవంతపు వసూళ్లు**
**- దౌర్జన్యాలతో ప్రజల జీవనం అస్తవ్యస్తం**




**నాయుడుపేట-సూర్యవాస్తవం:** చెన్నై-తిరుపతి-నెల్లూరు ప్రధాన రహదారి కూడలిగా పేరొందిన నాయుడుపేట పట్టణంలో కొందరు హిజ్రాల ఆగడాలు శాంతిభద్రతలకు సవాల్‌గా మారుతున్నాయి. నిత్యం వేలాది మంది ప్రయాణికులు రాకపోకలు సాగించే ఈ ప్రాంతంలో ప్రజలు భయంతో అడుగులు వేయాల్సిన పరిస్థితి నెలకొనడం తీవ్ర ఆందోళనకు దారి తీస్తోంది. బస్టాండ్, రైల్వే స్టేషన్, బజార్ వీధులు వంటి అత్యంత రద్దీ ప్రాంతాల్లో కొందరు హిజ్రాలు ప్రయాణికులు, పాదచారులను అడ్డగించి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు ఇవ్వని వారిపై అసభ్య పదజాలంతో దూషణలు, బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారన్న ఫిర్యాదులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. ద్విచక్ర వాహనాలను సైతం ఆపి డబ్బులు అడుగుతూ, నిరాకరించిన యువకులపై దౌర్జన్యానికి దిగుతున్నారని ప్రయాణికులు వాపోతున్నారు. ముఖ్యంగా మహిళలు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర భయభ్రాంతులకు గురవుతూ, ప్రజా ప్రదేశాల్లో స్వేచ్ఛగా తిరగలేని పరిస్థితి నెలకొన్నదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిస్థితి కొనసాగుతుంటే నాయుడుపేటలో ప్రజల భద్రతపై ప్రశ్నార్థక చిహ్నం ఏర్పడుతుందని విమర్శలు వినిపిస్తున్నాయి.

పోలీసు యంత్రాంగం ఇప్పటికైనా స్పందించి, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటున్న వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రజలకు భరోసా కల్పించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. శాంతిభద్రతల పరిరక్షణ ఎవరి బాధ్యత ప్రజల భద్రతపై అధికార యంత్రాంగం ఎప్పుడు దృష్టి సారిస్తుంది? అన్న ప్రశ్నలు పట్టణ ప్రజల నుంచి వినిపిస్తున్నాయి.

## విడపనకల్లు చెక్‌పోస్ట్ వద్ద ముమ్మరంగా వాహనాల తనిఖీలు

**- ఉల్లంఘనలపై ఎస్ఐ ఖాజా మొహిద్దీన్ ఈ చలానాలు జారీ**




**విడపనకల్లు - సూర్య వాస్తవం:** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు కర్నాటక రాష్ట్ర సరిహద్దు చెక్‌పోస్ట్ అయిన విడపనకల్లు వద్ద విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీలు విడపనకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్సై ఖాజా మొహిద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. చెక్‌పోస్ట్ వద్ద ఇటు జిల్లా గుండా... అటు కర్నాటక నుండీ రాకపోకలు సాగిస్తున్న వాహనాలను నిలిపి అనుమానాస్పద వాహనాలు, పత్రాలు, సరుకు రవాణాపై సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, అక్రమ రవాణా నివారణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా ఈ వాహనాల తనిఖీలు కొనసాగుతోన్నాయి. రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై వాహనదారులకు ఈ చలానాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర ప్రతి ఒక్క పౌరుడి బాధ్యత

**- మార్కెట్ యార్డ్ చైర్మన్ షఫినాయక్, ఎంపీడీవో రెడ్డయ్య**



**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** లక్కిరెడ్డిపల్లి మండలంలో స్థానికంగా ఉన్న గ్రామ సచివాలయంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని మండలాధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లక్కిరెడ్డిపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఎస్ఎండి షఫీ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఎండి షఫీ నాయక్, ఎంపీడీవో రెడ్డయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతి ఒక్క పౌరుడు తమ బాధ్యతగా పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా తమ చుట్టూ ఉన్న పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మురుగు నీటిని ఇంటి నివాస ప్రాంతాల్లో నిల్వ లేకుండా చూసుకోవాలని వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలని పొడి చెత్త తడి చెత్త వేరుచేసి గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య వాహనానికి అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో గ్రామపంచాయతీ కార్యదర్శి నరసింహులు, తెలుగు యువత అధ్యక్షుడు కొలిమి పకీరయ్య ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు వెంకటరామ రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమాన్ని పరిశీలించిన స్టేట్ నోడల్ అధికారి



**అనంతపురం వైద్యం - సూర్య వాస్తవం:** అనంతపురం నగరంలోని స్థానిక శ్రీనివాస నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలో పురపాలక ఉన్నత పాఠశాల, ఎర్నాల కొట్టాల అంగన్వాడి కేంద్రాన్ని ఐఐపిహెచ్ రాష్ట్ర నోడల్ అధికారి డాక్టర్ కిరణ్ సందర్శించి పాఠశాల, అంగన్‌వాడి కేంద్రాలలో రాష్ట్రీయ బాలల స్వస్థ కార్యక్రమం స్క్రీనింగ్ స్టేటస్‌ను పరిశీలించారు. ఈ సందర్శనలో డాక్టర్ కిరణ్ పిల్లలు బరువు, ఎత్తు ఫోర్‌డికి సంబంధించిన ఇతర పారామీటర్స్‌ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపూర్ డిస్ట్రిక్ట్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ శశి భూషణ్ కుమార్, డాక్టర్ విష్ణుమూర్తి ఆర్‌బిఎస్‌కే ప్రోగ్రామ్ ఆఫీసర్, డి.రజిత ఆర్.బి, ఎస్‌కే మేనేజర్, డాక్టర్ నరేంద్ర యూపిహెచ్‌సి వినాయక నగర్ తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్రలో ఎంపీడీఓ తేజోష్ణ

**పామిడి -సూర్యవాస్తవం :** పామిడి మండల పరిధిలోని 20 గ్రామపంచాయతీలలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా, సంపూర్ణ పారిశుధ్యంపై అవగాహన కార్యక్రమములు నిర్వహించడం జరిగినది. బహిరంగ ప్రదేశాలలో చెత్త వేయకూడదని, బహిరంగ మూత్ర/మల విసర్జన చేయకూడదని, పబ్లిక్ టాయిలెట్లను వినియోగించుకోవాలని తెలిపారు. వ్యక్తిగత పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. పరిశుభ్రత పాటించటం ద్వారా ఆరోగ్యంగా జీవించవచ్చని ఎంపిడిఓ తేజోష్ణ పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామపంచాయతీలో మూడోవా శనివారం వ్యక్తిగత, సమాజ పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఎంపిడిఓ తేజోష్ణ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాబాగ్యం అన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ చేపట్టి పరిసరాల పరిశుభ్రత ప్రతిపౌరుడి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ, సచివాలయాల ఉద్యోగులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## పట్టణాభివృద్ధికి బాటలు వేస్తూ...

# నిండు మనసుతో ప్రజలు ఆశీర్వదించాలి

- కోటి 20 లక్షల నిధులతో పనులు నిర్మిస్తున్నాం...
- పట్టణంలో సీసీ రోడ్లతో పాటు, అన్ని వసతులు కల్పిస్తాం...
- ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడమే నా బాధ్యత..
- ప్రజలకు ఎమ్మెల్యే కాలవ విజ్ఞప్తి




**రాయదుర్గం– సూర్య వాస్తవం:** పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల అవసరాలు తీర్చడానికి తాను నిరంతరం శ్రమిస్తున్నానని శాసన సభ్యులు కాలవ శ్రీనివాసులు స్పష్టం చేశారు. పట్టణంలోని 8వవార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రాయదుర్గం పట్టణంలోని ఎనిమిది, పదవ వార్ల పరిధిలో గడచిన ఆరు నెలల కాలంలో రూ.1.20కోట్ల విలువైన అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ రెండు వార్డుల పరిధిలోని రెండు సిమెంట్ కాంక్రీట్ రహదారుల ఏర్పాటుకు రూ.27 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. అంతర్గత రోడ్డుతో పాటు మురికి కాలువలు లేని ప్రాంతాలకు తొలి ప్రధాన్యత ఇస్తున్నామన్నారు. తొలి విడతగా రాయదుర్గం పట్టణంలో రూ.మూడు కోట్ల విలువైన పనులతో వివిధ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. 15 ఆర్థిక సంఘం నిధులతో కార్యక్రమాలు చేశామన్నారు. రూ.23 కోట్ల వ్యయంతో మురికి కాలువల నిర్మాణానికి ప్రత్యేక నిధులు తీసుకొస్తున్నట్లు తెలియజేశారు. రాబోయే నాలుగైదు నెలల్లో ఈ పనులు కూడా ప్రారంభిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చే రెగ్యులర్ గ్రాండ్ తో పాటు ఇతర మార్గాల ద్వారా నిధులు సమకూర్చి పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాయదుర్గం పట్టణ ప్రజా సౌకర్యాలు మెరుగుపరచడానికి నిత్యం సహాయకారిగా ఉంటానని ప్రజలకు హామీ ఇచ్చారు. అనంతరం పదవ వార్డు పరిధిలో జరిగిన "స్వచ్ఛ ఆంధ్ర బిస్వర్ణాంధ్ర" కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. తమ సొంత ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్ర విసర్జనను పూర్తిగా అరికట్టాలని ప్రతిజ్ఞ చేయాలన్నారు, స్వచ్ఛతతో పాటు పరిశుభ్రమైన మరుగుదొడ్లనే ఉపయోగించుకోవాలని తెలియజేశారు. రాయదుర్గం పట్టణ పరిశుభ్రత కోసం ఏడాది కాలంలో 24 వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించామన్నారు. ఇంకా ఎవరికైనా వ్యక్తిగత మరుగుదొడ్ల అవసరం ఉంటే ప్రభుత్వం ద్వారా ఆర్థిక సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. వీటితో పాటు బళ్ళారి రోడ్డు, ఇతర ప్రాంతాల్లో రూ.41.76లక్షల వ్యయంతో సామూహిక మరుగుదొడ్లు నిర్మిస్తామన్నారు. లక్ష్మీ బజార్లో సులబ్ కాంప్లెక్స్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వడం జరిగిందన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే కాలవ పట్టణ ప్రజలకు విన్న వించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు,గుద్దిటి లోకేష్, కార్పొరేషన్ డైరెక్టర్ పురుషోత్తం, మాజీ డైరెక్టర్ టశీకశాల హనుమంతు, బుదురు తిప్పేస్వమి, సంపత్ కుమారి, కొండాపురం శ్రీనివాసులు డబ్బిడి శివ, పద్మజ, పై తోట రామంజి, యాలపుల వెంకటేశులు, బంగి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## రామాయణ అంశంపై

# రాష్ట్రవ్యాప్తంగా పరీక్ష నిర్వహిస్తాం...

- విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో 1016 విద్యార్థులకు పరీక్షలు
- రామాయణంపై విద్యార్థులకు అవగాహన కల్పించడమే...
- విశ్వహిందూ ముఖ్య ఉద్దేశం..




**రాయదుర్గం– సూర్య వాస్తవం:**

విద్యార్థులకు రామాయణంపై అవగాహన కల్పించడానికి ఈ పరీక్షను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధ్యక్షుడు దేవి రెడ్డిపల్లి రాజేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విశ్వ హిందూ పరిషత్ లో సంస్కృత విభాగం అయిన విద్య వికాస సేవా సమితి ఆధ్వర్యంలో తేది 22-01-2026 గురువారం రోజున ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల యందు రామాయణం అంశం పై రాష్ట్ర వ్యాప్తంగా పరీక్షల నిర్వహణ జరిగినది. ఈ పరీక్షలలో రాష్ట్ర వ్యాప్తంగా 6 నుండి 10వ తరగతి వరకు వేలాది మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. రాయదుర్గం నియోజకవర్గం పరిధిలో పది పాఠశాలలకు చెందిన మొత్తం 1016 మంది విద్యార్థులు పరీక్షలు వ్రాయడం జరిగినది. స్వచ్ఛందంగా ఈ పరీక్షలు వ్రాయడానికి ఆసక్తి చూపిన విద్యార్థులకు మరియు అందుకు సహకరించిన పాఠశాల యాజమాన్యాలకు విశ్వ హిందూ పరిషత్ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నది. రామాయణం పై విద్యా ర్థులలో అవగాహన పెంచేందుకు, మానసిక వికాసం, నైతిక విలువలు నెలకొల్పేందుకు ఈ పరీక్షలు ఎంతో ఉపయోగపడ్డాయని భావిస్తున్నాము. ఈ పరీక్షలలో హిందూ విద్యార్థులే కాకుండా ముస్లిం మరియు క్రిస్టియన్ విద్యార్థులు కూడా ఎంతో ఆసక్తితో ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఈ పరీక్షలు వ్రాయడం హర్షించదగ్గ విషయం. అయితే ఈ పరీక్షలు జరపడం జీర్ణించుకోలేని వ్యక్తులు పరీక్షలు నిర్వహించిన పాఠశాలల యాజ మాన్యాలను బెదిరించి ఈ పరీక్షలను ఎలా అను మతించారని, మీ పై ఫిర్యాదులు చేస్తామని, పాఠశాలల పై దాడి చేస్తామని భయపెట్టడం సిగ్గుచేటని విశ్వ హిందూ పరిషత్ తెలియజేస్తున్నది. విద్యార్థులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రామాయణం పరీక్షలు వ్రాశారని ఇందులో పాఠశాల యాజమాన్యం ప్రోద్బలం ఏమి లేదని యాజమాన్యం వారు వివరించే ప్రయత్నం చేయగా మేము వామపక్షపార్టీకి చెందిన వారమని, ఇలాంటి పరీక్షలను మేము ఒప్పుకోమని హిందువులను, హిందుత్వాన్ని గుడ్డిగా వ్యతిరేకించే వ్యక్తులుగా వాదించడం సరికాదని విశ్వ హిందూ పరిషత్ తెలియజేస్తున్నది.

హిందుత్వానికి వ్యతిరేకంగా పనిచేయడమే వామపక్ష సిద్ధాంతమా? హిందూ దేశంలో హిందువుగా పుట్టి హిందుత్వాన్ని వ్యతిరేకించే పార్టీలో వుండటం ఈ దేశపు దౌర్భాగ్యమని, ఇలాంటి బెదిరింపులు ఇక నైనా మానుకోవాలని లేదంటే హిందువులు తగిన బుద్ధి చెబుతారని విశ్వ హిందూ పరిషత్ హెచ్చరిస్తున్నది. ఈ దేశంలో దశాబ్దాలుగా హిందుత్వాన్ని, హిందువుల సంస్కృతి సాంప్రదాయాలను వ్యతిరేకిస్తూ వస్తున్న పార్టీల పరిస్థితి ఏమైందో ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని విశ్వ హిందూ పరిషత్ హితవు చెబుతున్నది. ప్రజలలో అడ్రస్ గల్లంతైన వారు హిందూ వ్యతిరేక కార్యక్రమాలతో ఉనికి కోసం ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడటం హాస్యాస్పదంగా వుందని విశ్వ హిందూ పరిషత్ భావిస్తున్నది.

## వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమను

# సందర్శించిన డీఆర్డీడీఓ పీడీ శైలజ



**పామిడి– సూర్య వాస్తవం :** అనంతపురం జిల్లా పామిడి మండలం గజరాంపల్లి గ్రామంలో ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమను శనివారం డీఆర్డీడీఓ పీడీ శైలజ వారి బృందం సందర్శించారు. అనంతరం గార్మెంట్ పరిశ్రమను సందర్శించి పరిశ్రమలలో ఉన్నటువంటి ఫ్యాబ్రిక్ సెక్షన్, కటింగ్ సెక్షన్, ప్రొడక్షన్ సెక్షన్, ప్యాకింగ్ సెక్షన్, స్టోర్, క్యాంటీన్, లను సందర్శించిన అనంతరం శైలజ మాట్లాడుతూ కరువు జిల్లా అయినటువంటి అనంతపురం జిల్లాలో మారుమూల ప్రాంతంలో చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి మహిళల కోసం వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ ఎండి పెరుమాళ్ళ మమతారెడ్డి, పెరుమాళ్ళ జీవానంద రెడ్డిప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం జిల్లాలో ఇటువంటి పెద్ద పరిశ్రమ పెట్టడం ఎంతో కష్టమని ఈ పరిశ్రమను ఏర్పాటుచేసి 5000 మంది మహిళలకు ట్రైనింగ్ ఇవ్వడం 1000 మహి ళలకు జీవన ఉపాధి కల్పించడం పై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత పెరుమాళ్ళ జీవానంద రెడ్డి, సీఈఓ తిమ్మారెడ్డి, డీఆర్డీడీఓ పీడీ శైలజ, ఏపిఎం శివప్రసాద్, శివయ్య, పామిడి ఏపీఎం నల్లప్ప ప్రొడక్షన్ మేనేజర్ హరీష్, పాలాక్షి రెడ్డి, రామంజి, అశోక్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర'





**అనంతపురం కలెక్టరేట్ – సూర్య వాస్తవం :** అనంతపురం కలెక్టరేట్‌లో శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ ఏ.మలోల, జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి రామకృష్ణారెడ్డి, జిల్లా ట్రెజరీ అధికారి రమణయ్య, కలెక్టరేట్ ఏవో అలెగ్జాండర్, సెక్షన్ల సూపరింటెండెంట్లు రియాజుద్దీన్, వసంతలత, యుగేశ్వరి దేవి, కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఆర్ఓ మాట్లాడుతూ ప్రతి నెల మూడవ శనివారం స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో నిర్వహించడం జరుగుతుందని, కొన్ని కారణాలవల్ల నాలుగో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. "జీరో గ్యాప్ సానిటేషన్ ఆంధ్ర" అనే థీమ్‌తో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని, మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పరిసరాలను శుభ్రం చేశారు.

## పేదరికన్ని జయించాలంటే విద్య చాలా ముఖ్యం

**- తెలుగు యువత మండల అధ్యక్షుడు కావడి ప్రవీణ్**



**కదిరి –సూర్య వాస్తవం:** పేదరికన్ని జయించాలంటే విద్య చాలా ముఖ్యమని తనకల్లు మండల తెలుగు యువత అధ్యక్షుడు కావడి ప్రవీణ్ పేర్కొన్నారు. తనకల్లు మండల పరిధిలోని సీజీ ప్రాజెక్ట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు కందికుంట నారాయణమ్మ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ద్వారా శనివారం గైడులు, మెటీరియల్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ముఖ్యంగా బాలికలు ఉన్నత చదువులు చదువుకొని ఎదగాలని, విద్యతోనే అన్ని సాధ్యమని బాలికలు బాలురతో సమానంగా రాణిం చాలన్నారు, సమాజంలో మహిళల ప్రాధాన్యతను ప్రపంచానికి చాటాలని, ఆయన పేర్కొన్నారు . పేదరికాన్ని జయించాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమని,ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువును కొనసాగించాలని, ప్రభుత్వం విద్య కోసం ఎన్నెన్నో కార్యక్రమాలు చేపడుతుందని, పేద విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బీగం శంకర్ నాయుడు, వందేమాతరం టీం సభ్యులు బాగేపల్లి అశోక్, కుమార్, రాజశేఖర్ నాయక్, షాకీర్,శీనప్ప, టీడీపీ నాయకులు. వార్డు మెంబర్ తీరుపల్లి దామోదర్, వెంకట మల్లు నాయుడు, మహబూబ్ బాషా నాగభూషణ్ నాయక్ శ్రీరాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి డ్రైవింగ్ చేస్తే కఠిన శిక్ష తప్పదు : సీఐ బాబీ

**- నాయుడుపేటలో ఒక్కరోజే 11 కేసులు నమోదు**

**నాయుడుపేట –సూర్య వాస్తవం :** నాయుడుపేట పట్టణంలో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. పట్టణ పరిధిలో శనివారం నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మొత్తం 11 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.జిల్లా మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ నాయుడుపేట ముందు నిందితులను హాజరు పరచగా, కోర్టు ఒక్కొక్కరికి వివిధ రకాల శిక్షలు విధించింది. ఈ కేసులలో మొత్తం కలిపి రూ.1,10,000 జరిమానా విధించినట్లు అధికారులు తెలిపారు.ఈ సందర్భంగా పోలీసులు "మద్యం తాగి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రజల ప్రాణాల రక్షణ కోసమే కఠిన చర్యలు తీసుకుంటున్నాం" అని మాట్లాడుతూ చెప్పారు.ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ముఖ్యంగా మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని పోలీసులు సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని హెచ్చరించారు.

## కృత్రిమ మేధస్సు యంత్ర అభ్యాసంలో

# సత్తా చాటిన సానియా తాజ్ బర్షేక్

**అనంతపురం విద్య – సూర్య వాస్తవం:** కృత్రిమ మేధస్సు( ఏఐ)యంత్ర అభ్యాసంలో లండన్ లో తెలుగు బిడ్డ సానియా తాజ్ బర్షేక్ డిస్టింక్షన్ లో సత్తా చాటింది.మానవ జ్ఞానం అవసరమయ్యే పనులను యంత్రాలు నిర్వహించడానికి వీలు కల్పించడంపై ఈ రంగాలు దృష్టి పెడతాయి.కృత్రిమ మేధస్సు ( ఏఐ ), యంత్ర అభ్యాసం అనేవి యంత్రాలు సాధారణంగా మానవ జ్ఞానం అవసరమయ్యే పనులను నిర్వహించడానికి వీలు కల్పిస్తుంది. ఇటువంటి ఘనతను సాధించిన సానియా తాజ్ బర్షేక్ ను భారతదేశ ప్రజలు, బంధువులు, స్నేహితులు అభినందించారు. అనంతపురం జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యురాలు షేక్ హసీన్ వలి మాట్లాడుతూ సానియా భారతదేశనికి గొప్ప పేరు, గుర్తింపు తీసుకొచ్చిందని ఆమెకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.





# రాయచోటిని ప్రత్యేక జిల్లాగా ప్రకటించాలి

**- సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు**



**రాయచోటి-సూర్య వాస్తవం:** అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లికి తరలివెళ్లడంతో నిరసిస్తూ, రాయచోటి ప్రత్యేక జిల్లాగా ప్రకటించా లని కోరుతూ శనివారం రాయచోటి పట్టణంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి చీఫ్ సెక్రటరీ అమీర్ భాష, డిసిసి అధికార ప్రతినిధి ఆడిటర్ మనసు అలీ ఖాన్, పట్టణ అధ్యక్షుడు బాబా సర్దార్‌లు పదివేల సంతకాల సేకరణ అనే భారీ ప్రజా ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న రాయచోటి నియోజకవర్గం మరో 20 సంవత్సరాలు అభివృద్ధికి దూరమై అంధకారంలో రాష్ట్ర ప్రభుత్వం నెట్టేసిందన్న కారణంతో ప్రజల నుంచి సంతకాలను సేకరించి, వాటిని జిల్లా కలెక్టర్, గవర్నర్‌లకు సమర్పించేందుకు సిద్ధమవుతున్నామని వారు అన్నారు. రాయచోటి నియోజకవర్గ ప్రజల అభిప్రాయాలను తెలుసు కోకుండా, ప్రజల మనోభావాలు దెబ్బతింటా యన్న ఆలోచన లేకుండా కూటమి ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక నిర్ణయాలకు వ్యతిరేకిస్తూ సంతకాల సేకరణ కార్యక్రమాలు చేపట్టమ న్నారు. ఈ కార్యక్రమం ద్వారా నియోజకవర్గాలోని అన్నిగ్రామాలలో సంతకాల సేకరణ చేపట్టనున్నామని వారన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తోపాటు కార్మికులు, శ్రామికులు, ప్రజల అభిప్రాయాలనుసేకరించి సంతకాల రూపంలోను రాయచోటి నియోజవర్గ ప్రజల ఆవేదన వ్యక్తపరుస్తూ జిల్లా కలెక్టర్, గవర్నర్‌కు సమర్పించి రాయచోటిని ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేయాలని ప్రజల విన్నపాలు సమర్పించి న్యాయం చేయాలని అభ్యర్థిస్తా మన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు డిసిసి మైనారిటీ సెక్రెటరీ యహియాభాష, సోషల్ మీడియా చైర్మన్ నరేష్, చిన్నమండ మండల అధ్యక్షుడు షబ్బీర్, కాంగ్రెస్ నాయకులు రాజు, ఆఫీస్ జుల్లా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# రాయచోటిలో మోటార్ సైకిల్ ర్యాలీ






**అన్నమయ్య బ్యూరో - సూర్య వాస్తవం:** జాతీయ రోడ్డు భద్రతా మాసం - 2026 అవగాహన కార్యక్రమాలలో భాగంగా, శనివారం రవాణా శాఖ రాయచోటి పట్టణం లోని శివాలయం జంక్షన్ నుండి బంగ్లా జంక్షన్ వరకు ద్విచక్ర వాహన ర్యాలీని నిర్వహించింది. అన్నమయ్య జిల్లా జిల్లా రవాణా అధికారి కె.ప్రసాద్, రాయచోటి డిఎస్పీ ఎం.కృష్ణ మోహన్ శివాలయం జంక్షన్ వద్ద ద్విచక్ర వాహన ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ రాయ చోటి పట్టణంలోని బంగ్లా జంక్షన్ వరకు కొనసాగింది.. బి.వెంకట చలపతి, అర్బన్ సిఐ ఎస్. కుల్లయప్ప, రాయ చోటి పట్టణ ట్రాఫిక్ సిఐ బి. సుబ్బరాయుడు, జె. అనిల్ కుమార్, మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్లు ఎం.అజయ్ కుమార్, అసిస్టెంట్ మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్, పోలీస్ కానిస్టేబుళ్లు, రవాణా హోంగార్డులు ఇతర కార్యా లయ సిబ్బంది ఈ ర్యాలీలో పాల్గొన్నారు. ఈ ర్యాలీలో ద్విచక్ర వాహన షోరూమ్ డీలర్లు, సిబ్బంది, డ్రైవింగ్ స్కూల్ కరస్పాండెంట్లు, సిబ్బంది, పియుసి సెంటర్ ఇన్ ఛార్జిలు, ఎటిఎస్ సెంటర్ ఇన్‌ఛార్జిలు, సిబ్బంది పాల్గొ న్నారు. దాదాపు 200 మంది మోటార్ సైకిళ్లు హెల్మె ట్‌లు ధరించి, సీటు బెల్టులు ధరించి డ్రైవింగ్ స్కూల్ వాహనాలు, పియుసి వాహనాలు, ఆటో రిక్షాలు, 4 చక్రాల ఎల్‌జివిలు, మీడియం గూడ్స్ వాహనాలు, భారీ వస్తువుల వాహనాలు పాల్గొన్నారు. బంగ్లా జంక్షన్ వద్ద అన్ని ద్విచక్ర వాహన దారులు సర్కిల్‌గా ఏర్పడి రోడ్డు భద్రత అవగాహన, భద్రతా జాగ్రత్తలు, హెల్మెట్‌ల వాడ కం, సీటు బెల్టులు ధరించడం, అతి వేగాన్ని నివా రించడం, మోటార్ సైకిల్‌పై ముగ్గురు వ్యక్తులు ప్రయా ణించడం, ఓవర్‌లోడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, ఇతర అన్ని రోడ్డు భద్రతా జాగ్రత్తలను అన్నమయ్య జిల్లా రవాణా అధికారి, రాయచోటి డిప్యూటీ సూపరింటెండెంట్ వివరించారు. పాల్గొన్న వారందరూ రోడ్డు భద్రతా చర్యలతో కూడిన ప్రతిజ్ఞ చేశారు. రోడ్డు భద్రతా కరపత్రాలను అందరికీ పంపిణీ చేశారు.



# విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ

**తనకల్లు - సూర్య వాస్తవం:** మండల పరిధిలోని సీజీ ప్రాజెక్ట్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల నందు విద్యార్థినిలకు కందికుంట నారాయణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పదవ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు గైడులు, మెటీరియల్స్ ను తెలుగు యువత మండల అధ్యక్షులు కావడి ప్రవీణ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. యువత ముఖ్యంగా బాలికలు ఉన్నత చదువులు చదువుకొని ఎదగాలని, విద్యతోనే అన్ని సాధ్యమని బాలికలు బాలురతో సమానంగా రాణించాలని, సమాజంలో మహిళల ప్రాధాన్యతను ప్రపంచానికి చాటాలని, ఆయన పేర్కొన్నారు . పేదరికాన్ని జయించాలంటే అది కేవలం విద్యతోనే సాధ్యమని,ఎన్ని ఆటంకాలు ఎదురైనా చదువును కొనసాగించాలని,ప్రభుత్వం విద్య కోసం ఎన్నెన్నో కార్యక్రమాలు చేపడుతుందని, పేద విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని, విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ బీగం శంకర్ నాయుడు, వందేమాతరం టీం సభ్యులు బాగేపల్లి అశోక్, కుమార్, రాజశేఖర్ నాయక్, షాకీర్,శీనప్ప, తెదేపా నాయకులు. దామోదర్, వెంకట మల్లు నాయుడు, మహబూబ్ బాషా నాగభూషణ్ నాయక్ శ్రీరాముల నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# 43 ఉడేగోళం పాఠశాల ఘటనపై అధికారుల విచారణ

**- భోజనం తర్వాత రిహార్సలే అస్వస్థతకు కారణం: వైద్యులు స్పష్టం**



**కణేకల్ - సూర్య వాస్తవం:** కణేకల్ మండలం 43 ఉడేగోళం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఇటీవల పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురై ఆసుపత్రికి తరలించబడిన ఘటనపై అధికారులు సమగ్ర విచారణ నిర్వహించారు. ఈ ఘటనపై స్పష్టత కోసం తహశీల్దార్ బ్రహ్మయ్య, ఎంపీడీవో విజయ సింహ రెడ్డి, ఎంఈఓ లక్ష్మణ్ణ, వైద్యాధికారి పురుషోత్తం నాయక్ పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాఠశాల సిబ్బందితో మాట్లాడిన అధికారులు ఘటనకు గల కారణాలను పరిశీలించారు. మధ్యాహ్నం భోజనం చేసిన వెంటనే విద్యార్థులతో గణతంత్ర దినోత్సవ రిహార్సల్ చేయించడంతో కొంతమందికి వాంతులు రావడం, అస్వస్థతకు గురికావడం జరిగి నట్లు నిర్ధారించారు. ఈ ఘటనకు కలుషిత ఆహారం కారణం కాదని వైద్యాధికారులు స్పష్టం చేశారు. భోజనం అనంతరం తక్షణమే శారీరక శ్రమ చేయించడమే విద్యార్థుల అస్వస్థతకు కారణమై ఉండొచ్చని తెలిపారు. ప్రస్తుతం బాధిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకుంటామని పాఠశాల యాజమాన్యం వెల్లడించింది.



# రాజేష్ కుటుంబానికి ఆర్థిక సాయం

**- రూ.10 వేలు అందజేసిన బహుజన ఆటో యూనియన్ సంఘం**

**పామిడి- సూర్య వాస్తవం :** పెద్దవడుగూరు మండలం మిడుతూరు గ్రామంలో ఉండే రాజేష్ ఆటో డ్రైవర్ గా జీవనం సాగిస్తున్న ఉన్న రాజేష్ మరణించడంతో వారి కుటుంబానికి గుత్తి పామిడి బహుజన ఆటో యూనియన్ సంఘం సభ్యులు శనివారం రాజేష్ కుటుంబానికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. అనంతరం బహుజన ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాల నుండి కలిసిమెలిసి ఒకే కుటుంబంలో మా సంఘంలో ఉండేవాడు యూనియన్ సభ్యులు కలిసి కుటుంబానికి తమ వంతు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో, ఎదురూరు రామకృష్ణ, సంజీవయ్య, రామచంద్ర, రాజా హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు

# మఠాధిపతిని సన్మానించిన సిద్ధయ్య మఠం మఠాధిపతులు



**బ్రహ్మంగారిమఠం- సూర్య వాస్తవం:** జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం నూతన మఠాధిపతి శ్రీ వెంకటాద్రి స్వామినీ ముడుమాల సిద్దయ్య స్వామి వారి మఠం మఠాధిపతులు శ్రీ సిద్దేశ్వర స్వామి, శ్రీ పీరయ్య స్వామి, శ్రీకృష్ణమోహన్ స్వామి కలిసి పూలదండ వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోండి




**లక్కిరెడ్డిపల్లి - సూర్య వాస్తవం :** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఎన్‌ఎస్-ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక వెంకటేశ్వర జూనియర్ కళాశాలలో విద్యార్థులతో మానవహారం నిర్వహించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఓటు వజ్రాయుధం లాంటిదని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటు నమోదు చేసుకున్నవారు గ్రామీణ ప్రాంతంలో ప్రభుత్వ అవగాహన కార్యక్రమాలు చేపడుతుందని ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఘనంగా బీహార్ మాజీ ముఖ్యమంత్రి భారతరత్న జన నాయక్ శ్రీ కర్పూరి ఠాకూర్ జయంతి






**పామిడి - సూర్యవాస్తవం:** పామిడి పట్టణంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి భారతరత్న జన నాయక్ శ్రీ కర్పూరి ఠాకూర్ జయంతిని శుక్రవారం సాయంత్రం బీజేపీ కార్యాలయంలో నిర్వహించారు. ఆ మహానియూని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అయన మచ్చలేని రాజకీయ నాయకుడని, స్వాతంత్ర ఉద్యమంలో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని 26నెలలు జైలు జీవితం అనుభవించారని బీజేపీ మండల అధ్యక్షులు అంజి నాయక్ తెలిపారు. గాంధీ జీ పట్ల ఆకార్షితులై స్వాతంత్ర్య ఉద్యమం పాల్గొ న్నారని తెలిపారు ఎందరో బీహార్ నాయకులకు ఆదర్శ ప్రాయుడు అయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED OWNED BY MOGAL IRSHAD BAIG, ON BEHALF OF IRS PUBLICATIONS , 13-2-819-2 RAMBOW RESIDENCE , RTC BUS STAND ROAD, SRINIVASA NAGAR, ANANTAPURAM, ANDHRAPRADESH-515001, VIJ. ADDRESS : SHEETAL APARTMENT, TF2 DR NO : 30-2-15/IE VIJAYAWADA-10, EDITOR : M.IRSHAD BAIG, CELL : 918500425222 ( ASSOCIATE EDITOR -N.ARIF ALI )